జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 16 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 39 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:05 AM , సూర్యాస్తమయం : 06:33 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com


## ట్రంప్ దూకుడుకు చైనా కళ్లెం

- కీలక ఖనిజాల ఎగుమతులు నిలిపివేత
- టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాలకు ముడిసరుకు దెబ్బ

వాషింగ్టన్,ఏప్రిల్15(ప్రజాజ్యోతి): అమెరికా– చైనాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో చైనా కూడా ట్రంప్ తీరుకు ఘాటుగా సమాధానం

మిగతా1 2లో..

## ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు

**ఈయేడు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడి**

న్యూఢిల్లీ,ఏప్రిల్15(ప్రజాజ్యోతి): దేశ రైతులు, ప్రజలకు భారత వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని చెప్పింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే ఎక్కువగానే వర్షపాతం నమోదవుతుందని

మిగతా 2లో..

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఛార్జ్‌షీట్

**ఛార్జిషీట్‌లో సోనియా, రాహుల్ పేర్లు**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్**



న్యూఢిల్లీ,ఏప్రిల్15(ప్రజాజ్యోతి): 'నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు–చేసుకుంది. ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. ఇప్పటికే ఈ కేసుతో ముడిపడి ఉన్న ఆస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసిన ఈడీ అధికారులు.. తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై ఏప్రిల్ 25న దిల్లీ ప్రత్యేక కోర్టు విచారణ చేపట్టనుంది. మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే తొలిసారి. హరియాణాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన

మిగతా 2లో..




# పార్టీ గీతదాటితే ఊరుకునేది లేదు

## మంత్రివర్గ విస్తరణ అధిష్టానం పరిధిలో ఉంది

- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- హైదరాబాద్ వీడి గ్రామాలకు తరలి వెళ్లాల్సిందే
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండండి
- విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ సూచన
- రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం
- అనేకకార్యక్రమాలు అమలుచేసి చూపాం
- సీఎల్పీ సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఏప్రిల్15(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పా÷–టీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో

మిగతా 2లో..

## వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

**స్త్రీ సమ్మిట్ కార్యక్రమంలో భట్టి విక్రమార్క**

హైదరాబాద్,ఏప్రిల్15(ప్రజాజ్యోతి): వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశం లభించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుకు ఫ్రీ రుణాలు ఇస్తున్నామని చెప్పారు. స్వయం సహాయక గ్రూపులకు రూ.20 వేల కోట్లకు పైగా లోన్లు ఇస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ తాజ్ డక్కన్ హోటల్ లో నిర్వహించిన స్త్రీ సమ్మిట్ 2.0 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు భట్టీ–. హైదరాబాద్ సిటీ




మిగతా 12లో..

## నోవాటెల్ హోటల్ లిఫ్ట్‌లో టెక్నికల్ సమస్య

**ఓవర్‌లోడ్‌తో కిందకు దిగిపోయిన లిఫ్ట్**
**లిఫ్ట్‌లో సీఎం, తదితరులతో ఓవర్‌లోడ్**
**ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న సిబ్బంది**

హైదరాబాద్,ఏప్రిల్15(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో రేవంత్ రెడ్డి ఎక్కిన లిఫ్ట్ ఓవర్‌లోడ్ కారణంగా సాంకేతకి సమస్య ఏర్పడింది. ఓవర్ వెయిట్‌తో ఉండాల్సిన ఎత్తు కంటే లిఫ్ట్ లోపలికి దిగిపోయింది. సీఎం ఎక్కిన లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య

మిగతా 2లో..

## ఇందిరమ్మ లబ్దిదారులకు శుభవార్త

**తొలివిడతలో 12మందికి చెక్కుల పంపిణీ**

హైదరాబాద్,ఏప్రిల్15(ప్రజాజ్యోతి): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల కలను సాకారం చేసే దిశగా మరో అడుగు వేసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం 12 మంది లబ్ధిదారులకు లాంఛనంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రూ. 20.19 కోట్లను 2,019 మంది లబ్ధిదారులకు విడుదల చేశారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మొదటి విడతలో 70,122 ఇళ్లను మంజూరు చేసిన ప్రభుత్వం, ఇందులో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి చేసుకున్న 2,019 మందికి ఈ నిధులను అందించింది. ఇప్పటివరకు 13,500 ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేసుకున్నాయి. ఈ పథకం ద్వారా పేదలకు సొంత ఇల్లు అనే కలను సులభతరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని తెలిపారు. బేస్‌మెంట్, గోడలు లేదా శ్లాబ్ నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు

మిగతా 2లో..

# ఆర్థిక వ్యవస్థలో పురోగతి

- ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ
- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఆర్థిక వ్యవస్థ పురోగతి
- ఇతర నగరాలకన్నా హైదరాబాద్‌లో 56శాతం వృద్ధిరేటు
- గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ : మంత్రి శ్రీధర్‌బాబు
- సిటిజన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవం




హైదరాబాద్,ఏప్రిల్15(ప్రజాజ్యోతి): గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించిన సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. దిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. ఈ క్రమంలో తెలంగాణ దేశంలో 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగేందుకు చేస్తున్న ప్రయత్నానికి దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం బలమైన ప్రభుత్వ ప్రైవేటు– భాగస్వామ్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటు–ంది. పెట్టు–బడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని శ్రీధర్‌బాబు అన్నారు. అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ సేవల దిగ్గజం సిటిజన్ ఫైనాన్షియల్ గ్రూప్ తాజాగా హైదరాబాదులో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తో జతకట్టి తన గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసింది.

మిగతా 12లో..

## నేటినుంచి జపాన్ పర్యటనకు సీఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్15(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటన కు బయల్దేర నున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం సీఎం వెంట వెళ్లనున్నారు. ఏప్రిల్ 16 నుంచి 22 వరకు తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్ లో పర్యటించనుంది. టోక్యో, మౌంట్ ఫుజి, ఒసాకా, హిరోషిమా లో ముఖ్యమంత్రి బృందం పర్యటించ నుంది. ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశానికి చెందిన ప్రముఖ

మిగతా 12లో..

## మే15 నుంచి26 వరకు సరస్వతీ పుష్కరాలు

**కాళేశ్వరంలో పుష్కర ఏర్పాట్లు**
**మొబైల్ యాప్ ప్రారంభం**

హైదరాబాద్,ఏప్రిల్15(ప్రజాజ్యోతి): తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు జరగనున్నాయి. పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్, మొబైల్ యాప్, పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. పుష్కరాల వేళ

మిగతా 12లో..

## భూముల అమ్మకంలో బీఆర్ఎస్‌తో పోటీ

- అప్పులు, భూముల అమ్మకంతో నడుస్తున్న ప్రభుత్వం
- పార్టీ జాతీయ అధ్యక్షుడి రేసులో లేను
- తెలంగాణలోనూ ఎన్‌డిఎ కూటమి ఏర్పాటు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్15(ప్రజాజ్యోతి): తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ–పడుతోందన్నారు. హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి

మిగతా 12లో..



## ప్రభుత్వాన్ని కూలుస్తామంటే ఊరుకోం

- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ హెచ్చరిక
- కేసీఆర్ ఆదేశాలతోనే కొత్త పలుకులు
- ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో భారాస నేతలు
- ప్రభుత్వం చేసే మంచి పనులు జీర్ణించుకోలేని నేతలు
- ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై పొంగులేటి ఆగ్రహం

హైదరాబాద్,ఏప్రిల్15(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతామంటే చూస్తూ ఊరుకోం అని.. ఇక్కడ ఎవరూ చేతులు కట్టుకుని కూర్చోలేదంటూ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు హెచ్చరించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత అవినీతి చేసిందో.. ఎంత దోచుకుందో.. కాంట్రాక్టర్ల పేరుతో తెలంగాణ జనం సొమ్మును ఏ విధంగా లూటీ చేసిందో అనటానికి..

మిగతా 2లో..

# సంపాదకీయం

## రష్యా బాటలోనే.. ట్రంప్ యుద్ధం !

ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ముగియనే లేదు...ట్రంప్ రూపంలో మరో యుద్ధం మొదలయ్యింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇది ఇంకా కొనసాగు తుండగానే గాజాపై ఇజ్రాయిల్ దాడులు కూడా ప్రభావం చూపాయి. ఇలా అంతర్జాతీయంగా జరుగుతున్న దాడుల కారణంగా ప్రపంచ మార్కెట్లు కుదుపునకు గురవుతున్నాయి. తాజాగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే మరో రకమైన యుద్ధానికి తెరతీసారు. సుంకాలతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థపై దాడి మొదలు పెట్టారు. ఇది తమకూ వర్తిస్తుందని గుర్తించడం లేదు. అందుకే చైనా ధీటుగానే స్పందిస్తోంది. కొన్ని వస్తువులపై అమెరికాకు పోటీగా సుంకాలు విధించడంతో పాటు, మరికొన్ని వస్తువులను అమెరికాకు సరఫరా చేయడం ఆపేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఒక్క ఉక్రెయినే కాకుండా రష్యా కూడా కోలుకోలేని విధంగా దెబ్బతింది. అంతేగాకుండా యుద్ధానికి దిగితే విరమించుకోవడం అంత ఈజీ కాదని తెలిసి వచ్చింది. ఈవ్యవహారం సమసిపోక ముందే ఇప్పుడు ట్రంప్ తీరుతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక విధాలుగా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. అంతకుమించి అమెరికాలో కూడా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారు. ట్రంప్ విధానాలను తూర్పారా బడుతున్నారు. అయినా ట్రంప్‌లో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రపంచ దేశాలు అన్నిటినీ ట్రంప్ వచ్చీరాగానే ఆందోళనలో పడేశాడు. అమెరికాలో చదువుకుంటున్న వారిని, అక్కడికి వెళ్లి ఉంటున్న వారిలో సైతం కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ప్రపంచ దేశాల ప్రజలు ట్రంప్ చర్యలు చూసి నవ్వుకుంటున్నారు. సకల దేశాలపై విధించిన సుంకాల వివరాలను ట్రంప్ ప్రకటించారు. కొన్ని దేశాల విషయంలో మాత్రం కొంత ఉదారతను చూపారు. నిరుద్యోగం భారీగా పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి చేయడం లక్ష్యంగా సమస్యలను తొలగిం చేందుకు ట్రంప్ సంకల్పించారు. అమెరికా మహా సంపన్న దేశం. మహాశక్తిమంతమైన దేశం. వైజ్ఞానిక, సాంకేతిక నవకల్పనలు అన్నీ ఆ దేశ ప్రతిభా ఫలాలే. ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ప్రయోగ శాలలు, ఉత్కృష్ట కంపెనీలు అమెరికా లోనే ఉన్నాయి. అమెరికా డాలర్ రిజర్వ్ కరెన్సీగా ప్రపంచ దేశాల ఆమోదం పొందింది. అమెరికా గ్రీన్ కార్డ్, అమెరికా పాస్‌పోర్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని ఆకర్శిస్తోంది. ఉద్యోగం దొరికితే చాలు అక్కడే స్థిరపడి పోవాలనుకునే భారతీయులు ఎందరో. చైనా, ఇండియాతో సహా అనేక దేశాలు తమ విదేశ మారక ద్రవ్య నిల్వలలో అత్యధిక భాగాన్ని అమెరికా బాండ్ల రూపంలో భద్రపరచుకుంటున్నాయి. ప్రపంచంలో ద్రవ్యలోటు లేని ఏకైక దేశం అమెరికాయే గనుక ఆ దేశ బాండ్లు తమకు ఆర్థిక భద్రత సమకూరుస్తాయని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. దురదృష్ట వశాత్తు తమకు ఎలాంటి లబ్ధిని సమకూర్చడం లేదని ట్రంప్‌ను గెలిపించిన అమెరికా ప్రజలు భావిస్తున్నారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో ఈ సుంకాల యుద్ధం మొదలు పెట్టారో కానీ...అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి గెలిచిన తరువాత డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, చర్యలు సంచలనం కలిగిస్తున్నాయి. వాటి పర్యవసానాలు సుదీర్ఘకాలం ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయనున్నాయి. దేశదేశాల నుంచి ప్రతిభావంతుల వలసలు అమెరికాకు నిలిచిపోతాయన్న ఆందోళనలను ట్రంప్ పట్టించుకోవడం లేదు. సరుకుల వాణిజ్యానికి గణనీయమైన విఘాతం కలుగుతుంది. సరఫరా చైన్ ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. ట్రంప్ విధానాల పర్యవసానాలను ఎదుర్కోవడంలో చాలా సంపన్న దేశాలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ట్రంప్ ఏవో భ్రమలతో దబాయిస్తున్నారని అందరికీ అర్థమవుతుంది. అమెరికాలోకి దిగుమతి అవుతున్న సరుకులపై భారీ సుంకాలతో సంభవించే ధరల పెరుగుదలను అమెరికా ప్రజలు భరించలేరు. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుంది. లక్షలాది ప్రజలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదమున్నది. ట్రంప్ చర్యల కారణంగా అక్కడ ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులను అమెరికా ప్రజలు సహించరు. అమెరికా ఫస్ట్ నినాదాన్ని స్వాగతిస్తూనే ట్రంప్ తీరును ఎండగడుతున్నారు. అమెరికన్లు కూడా ద్రవ్యోల్బణం తాకిడికి తీవ్రంగా గురవుతారు. ఇప్పటికే అమెరికా వ్యాప్తంగా అన్ని పెద్ద నగరాలలోను వేలాదిగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత పెరిగినప్పుడు ఈ ఆందోళనలు మరింత తీవ్రం కాక తప్పవు. అమెరికా ప్రజల ఆగ్రహావేశాలకు ట్రంప్ ఎలా ప్రతిస్పందిస్తారన్నది తెలియాల్సి ఉంది. అనవసరంగా తేనెతుట్టెను కదిపిన ట్రంప్, తనకూ పుతిన్‌కు పెద్దగా తేడా లేదని నిరూపించుకున్నారు. ఆధునిక యుద్ధాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తాయని అనుభవంలోకి వచ్చింది. అమెరికా బాండ్లపై వడ్డీ రేట్ల తీరుతెన్నులను ఆయన తప్పక పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ట్రంప్ సుంకాల దెబ్బను కొన్ని దేశాలు తీవ్రంగానే ప్రతిఘటిస్తున్నాయి. స్పందిస్తున్నాయి. ప్రతీకార సుంకాలను చైనా విధించింది. నీ బెదిరంపులను పట్టుకోబోమని తేల్చింది. కెనడా, యూరోప్ గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. సుంకాల సమరాన్ని అమెరికా అనివార్యం చేస్తే, చైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు. రాజీ లేని పోరుకు బీజింగ్ సమాయత్తమై ఉన్నది. ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధంపై భారత్ ఆచితూచి అడుగేస్తోంది. మోదీ ప్రభుత్వం ఈ విషయమై జాగరూకతతో వ్యవహరించడం కూడా ముఖ్యమే. ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడంతో అందరూ సంతోషిస్తున్నారు. ఈ యుద్ధ విరామంతో, ఆయనను ఆర్థిక వివేకం కలిగి ఆలోచన చేస్తే ఆయనతో పాటు..ప్రపంచ దేశాలకు కూడా మంచిదే. కానీ ఇలాగే సుంకాల యుద్ధం కొనసాగిస్తే...దానికి ఫలితం కూడా అనుభవించక తప్పదు. ట్రంప్ విధానాలతో ప్రపంచం ఆర్థిక మాంద్యంలోకి వెడుతోందని ఆర్థికవేత్తలు చాలా మంది గట్టిగా అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక మాంద్యం ముంచుకు వస్తోందని కూడా పలువురు ఘంటాపథంగా చెబుతున్నారు.

## నోవాటెల్ హోటల్ లిఫ్ట్‌లో టెక్నికల్ సమస్య

మొదటిపేజీ తరువాయి..

తలెత్తింది. 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో లిఫ్ట్ మొరాయించింది. ఓవర్ వెయిట్ కారణంగా ఉండాల్సిన ఎత్తు కంటే లోపలికి దిగిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, సెక్యూరిటీ- సిబ్బంది లిఫ్ట్‌ను ఓపెన్ చేసి వేరే లిఫ్ట్‌లో సీఎంను కిందకు పంపించారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా అధికారులు, సిబ్బంది ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో అర్థంకాక కాసేపు అయోమయానికి గురయ్యారు. అనంతరం పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలుసుకుని లిఫ్ట్ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం మరో లిఫ్ట్‌లో ముఖ్యమంత్రిని అధికారులు తరలించారు. సీఎల్పీ సమావేశం సందర్భం హోటల్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్‌లు, కొంతమంది ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికి హోటల్ లోపలికి తీసుకెళ్లారు. అయితే పైఅంతస్తుకు వెళ్లే క్రమంలో 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో రేవంత్ రెడ్డితోపాటు 13 మంది ఎక్కారు. దీంతో లిఫ్ట్ ఉండాల్సిన స్థానం కంటే కిందికి కుంగిపోయింది. వెంటనే అలారం మోగడంతో అధికారులు, హోటల్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు. హుటాహుటిన లిఫ్ట్ వద్దకు పరుగులు పెట్టారు. అనంతరం సీఎం సహా అందరినీ లిఫ్ట్ నుంచి బయటకు తీసుకువచ్చారు. అనంతరం మరో లిఫ్ట్‌లో సమావేశం జరుగుతున్న సెకండ్ ఫ్లోర్‌కు తీసుకెళ్లారు. రేవంత్ రెడ్డి ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో ఎమ్మెల్యేలు, అధికారులు, హోటల్ సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

అధికారుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు. మీరే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే, డబ్బులు నేరుగా మీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ వినూత్న విధానం లబ్ధిదారులకు సమయం ఆదా చేయడమే కాక, నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేస్తుందని అంటున్నారు. ఇళ్ల నిర్మాణం విషయంలో కొన్ని మార్గదర్శకాలను కూడా మంత్రి వివరించారు. లబ్ధిదారులు కనీసం 400 చదరపు అడుగులు, గరిష్టంగా 600 చదరపు అడుగుల లోపు ఇంటిని నిర్మించుకోవాలి. ఇది లబ్ధిదారులకు



సౌకర్యవంతమైన, సమర్థవంతమైన గృహాలను అందించడంలో సహాయపడుతుందని పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లక్షలాది కుటు-ంబాలకు సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కారు పనిచేస్తోంది. ఈ పథకం రాష్ట్రంలో గృహ నిర్మాణ రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తుందని, లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అంతా ఆశిస్తున్నారు

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఛార్జ్‌షీట్



మొదటిపేజీ తరువాయి..

కొన్ని గంటల వ్యవధిలోనే ఈ పరిణామం చోటు-చేసుకోవడం గమనార్హం. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీ-వల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా నోటీసులు జారీ చేసింది. తాజాగా దిల్లీ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ.. తదుపరి విచారణను కొనసాగిస్తున్నట్లు- తెలిపింది.నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడమనేది చట్టబద్ధమైన పాలన ముసుగులో ప్రభుత్వ ప్రాయోజిత నేరంగా కాంగ్రెస్ పేర్కొంది. తమ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నేతలపై ఛార్జిషీట్ దాఖలు చేయడం.. ప్రధాని, హోంమంత్రి ప్రతీకార రాజకీయాలు, బెదిరింపులకు పాల్పడటం తప్ప మరొకటి కాదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మండిపడ్డారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ, నాయకత్వం మౌనంగా ఉండబోవన్న ఆయన.. 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కాంగ్రెస్ అగ్రనేతల పేర్లతో ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడంపై ఆ పార్టీ ఎంపీ అఖిలేశ్ ప్రసాద్ సింగ్ స్పందించారు. ప్రతీకారంతో, విపక్ష నేతలను ఉచ్చులో పడేసేందుకు భాజపా ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కానీ, ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ భయపడదన్నారు.

# పార్టీ గీతదాటితే ఊరుకునేది లేదు

మొదటిపేజీ తరువాయి..

సిఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిసి చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం




సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు ఈ పథకాలను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ (సీఎల్పీ) సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం కోసం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాల గురించి వివరించారు. 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకం, 8 వేల కోట్లతో యువతకు అవకాశాలు, సన్న ధాన్యంపై రూ.500 బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకొస్తున్నాయని అన్నారు. సంక్షేమం ఒక ఎత్తైతే, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాలు మరో ఎత్తని ఆయన పేర్కొన్నారు. 'ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన వంటి అంశాలను మేము పకడ్బందీగా పూర్తి చేశాం. ఈ రెండు అంశాలు గత దశాబ్దాలుగా ఎందరో గొప్ప నాయకులు సాధించలేనివి. మన ప్రభుత్వం ధైర్యంగా, అందరితో చర్చించి, పారదర్శకంగా ఈ లక్ష్యాలను నెరవేర్చిందని విక్రమార్క గర్వంగా చెప్పారు. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని, ఇప్పటికే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ మొదలైందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఆమోదించాం. ఇది సామాజిక న్యాయం దిశగా కాంగ్రెస్ చేసిన గొప్ప అడుగని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో భూసంస్కరణల వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని, అందుకే దేశంలో సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిందని విక్రమార్క గుర్తు చేశారు. అయితే, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ వంటి నిర్ణయాలు గతంలో పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలకు రుచించడం లేదని ఆయన విమర్శించారు. ఈ నిర్ణయాలు వారి అస్తిత్వానికే సవాల్ విసురుతాయి. అందుకే బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్రలు చేస్తూ, ఉన్నది లేనట్టు-, లేనిది ఉన్నట్టు- చిత్రీకరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. కంచ గచ్చిబౌలి వివాదంపై కూడా ఆయన స్పందిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే భయంతో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్‌ను ఉపయోగించి అసత్య ప్రచారం చేస్తున్నాయి. వారు ఏనుగులు, పులులు తిరుగుతున్నాయని చెప్పినా, ప్రజలు సత్యాన్ని గుర్తిస్తారని వ్యాఖ్యానించారు.చివరగా, బహుజన వర్గాలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ కుల సర్వే మీ కోసం, మీ హక్కుల కోసం కాంగ్రెస్ చేసింది. మాతో కలిసి నడవండి, బహుజన శక్తిని చాటి చెప్పండని ఆయన కోరారు.

## నోవాటెల్ హోటల్ లిఫ్ట్‌లో టెక్నికల్ సమస్య

మొదటిపేజీ తరువాయి..



తలెత్తింది. 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో లిఫ్ట్ మొరాయించింది. ఓవర్ వెయిట్ కారణంగా ఉండాల్సిన ఎత్తు కంటే లోపలికి దిగిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, సెక్యూరిటీ- సిబ్బంది లిఫ్ట్‌ను ఓపెన్ చేసి వేరే లిఫ్ట్‌లో సీఎంను కిందకు పంపించారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా అధికారులు, సిబ్బంది ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో అర్థంకాక కాసేపు అయోమయానికి గురయ్యారు. అనంతరం పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలుసుకుని లిఫ్ట్ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం మరో లిఫ్ట్‌లో ముఖ్యమంత్రిని అధికారులు తరలించారు. సీఎల్పీ సమావేశం సందర్భం హోటల్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్‌లు, కొంతమంది ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికి హోటల్ లోపలికి తీసుకెళ్లారు. అయితే పైఅంతస్తుకు వెళ్లే క్రమంలో 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో రేవంత్ రెడ్డితోపాటు 13 మంది ఎక్కారు. దీంతో లిఫ్ట్ ఉండాల్సిన స్థానం కంటే కిందికి కుంగిపోయింది. వెంటనే అలారం మోగడంతో అధికారులు, హోటల్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు. హుటాహుటిన లిఫ్ట్ వద్దకు పరుగులు పెట్టారు. అనంతరం సీఎం సహా అందరినీ లిఫ్ట్ నుంచి బయటకు తీసుకువచ్చారు. అనంతరం మరో లిఫ్ట్‌లో సమావేశం జరుగుతున్న సెకండ్ ఫ్లోర్‌కు తీసుకెళ్లారు. రేవంత్ రెడ్డి ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో ఎమ్మెల్యేలు, అధికారులు, హోటల్ సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది.

# ప్రభుత్వాన్ని కూలుస్తామంటే ఊరుకోం

మొదటిపేజీ తరువాయి..

కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనం అంటూ దుమ్మెత్తిపోశారు. దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తోపాటు- మంత్రులు, ఎమ్మెల్యే స్పందించారు.కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులు, నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ స్పందిస్తూ.. చోటామోటా కాంట్రాక్టర్లు కూల్చితే కూలే ప్రభుత్వం కాదని, ఎమ్మెల్యేల సంపూర్ణ మద్దతు తనకు ఉందని చెప్పారు. చోటామోటా బ్యాచ్‌కి భయపడమని, బీఆర్ఎస్ పదేండ్లు యథేచ్ఛగా దోచుకుందని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు అమ్ముడు, కొనుగోలుపై అనుభవం ఉందని, ఎమ్మెల్యేలు సంతలో పశువులు కాదని పీసీసీ చీఫ్ కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ నేతలకు కనీస గౌరవం లేదని, డబ్బులకు అమ్ముడు పోయే ఎమ్మెల్యేలని బీఆర్ఎస్ అంటోందని, ప్రభుత్వ పెద్దలతో చర్చించి కొత్త ప్రభాకర్ వ్యాఖ్యలపై తగిన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు మద్దతిచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని పలువురు కోరుతున్నారంటూ భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే అధికార దాహంతో కూల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. అర్హులైన అందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే జీవోను విడుదల చేశామన్నారు. 'భూభారతి' వచ్చాక కొత్త ప్రభాకర్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో అక్రమంగా భూములు కొల్లగొట్టారు. వాటిని భూభారతి ద్వారా ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది. అందుకే ఆయన భయాందోళనకు గురవుతున్నారు. కేసీఆర్ సూచన మేరకే ప్రభాకర్‌రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని భారాస నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. భూభారతితో పేదల ఆస్తులను తిరిగి పేదలకు పంచుతాం. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలుస్తామని పగటి కలలు కంటున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి కేసీఆర్ ఆత్మ. ఈ ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు జరుగుతున్నాయి. వెంటనే సీఎం అయిపోవాలని తండ్రి, కుమారుడు చూస్తున్నారని పొంగులేటి వ్యాఖ్యానించారు. భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖండించారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలనే యత్నాన్ని కుట్రకోణంగా భావిస్తున్నామన్నారు. ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరతామని చెప్పారు. కుట్రకోణం ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ట్రంప్ దూకుడుకు చైనా కళ్లెం

మొదటిపేజీ తరువాయి..

ఇస్తోంది. ఈక్రమంలో అమెరికాకు అవసరమైన పలు వస్తువులపై నిషేధం విధించి, ఎగుమతులను నిలిపివేసింది. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యూఎస్ 145 శాతానికి పెంచినట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు ప్రతిగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 125 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతటితో ఆగకుండా తమ దేశంలో లభ్యమయ్యే అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను యూఎస్‌కు ఎగుమతి చేయడాన్ని ఆపేస్తున్నట్లు బీజింగ్ పేర్కొంది. ఈ ప్రకటనపై అమెరికా స్పందించింది. ఖనిజాల ఎగుమతి విషయంలో చైనా తీసుకున్న నిర్ణయం ఆందోళనకరంగా ఉందని ట్రంప్ ముఖ్య ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన కెవిన్ హసెట్ పేర్కొన్నారు. టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ రంగంలో ఈ ఖనిజాల అవసరం ఎక్కువగా ఉందన్నారు. డ్రాగన్ నిర్ణయం వల్ల పశ్చిమదేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్ల కంపెనీలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని.. వీటిపై డ్రాగన్‌తో చర్చలు జరిపే అవకాశం ఉందని తెలిపారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల 100 శాతం మాంద్యం వస్తుందని తామేమీ అనుకోవట్లేదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90శాతం చైనా నుంచే వెళుతున్నాయి. తాజాగా బీజింగ్ చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా వరకే పరిమితం కాదు.. అన్ని దేశాలపైనా ఉండనుంది. తొలుత చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను ట్రంప్ 54శాతం పెంచడంతో కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. మరోసారి అగ్రరాజ్యం సుంకాలను 145 శాతానికి పెంచడంతో అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలు, ఇతర ఉత్పత్తులను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతోపాటు- ఎక్స్‌పోర్ట్ లైసెన్స్‌లను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాక్‌హీడ్‌మార్టిన్, -టె-స్లా, యాపిల్ వంటి సంస్థలు చాలా ముడిపదార్థాల కోసం బీజింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్‌ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం ఇవి సరిపోవు. దీంతో అమెరికా ప్రభుత్వం చైనా చర్యలపై ఆందోళన వ్యక్తంచేస్తోంది.

# ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు

మొదటిపేజీ తరువాయి..

మంగళవారం అంచనా వేసింది. మొత్తం సీజన్‌లో ఎల్ నినో పరిస్థితుల అవకాశాన్ని తోసి పుచ్చింది. నాలుగు నెలల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. మొత్తం దీర్ఘకాల సగటు- వర్షాపాతం 105శాతంగా ఉంటుందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. న్యూఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. దేశంలో 1971-2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు- 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండాదని పేర్కొన్నారు. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాపాతంతో సంబంధం ఉన్న ఎల్ నినో పరిస్థితులు ఈ సారి అభివృద్ధి చెందే అవకాశం లేదన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్నాటకలోనూ సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని చెప్పింది. వాతావరణ శాఖ ఇచ్చిన అప్‌డేట్ దేశ రైతులకు ఎంతో ఉపశమనం కలిగించనున్నది.నైరుతి రుతుపవనాలు భారత దేశ వ్యవసాయరంగానికి ఎంతో కీలకమైనవి. వ్యవసాయం దేశ జనాభాలో దాదాపు 42.3 శాతం మందికి జీవనోపాధి అందిస్తున్నది. అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు 18.2శాతం దోహదపడుతున్నది. ఇటీ-వల కాలంలో వర్షం కురిసే రోజులు తగ్గుతుండగా.. స్వల్ప వ్యవధిలో భారీ వర్షాలు పెరుగుతోంది. దాంతో తరచూ కరువులు, వరదలు సంభవిస్తున్నాయని వాతావరణశాఖ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే తీవ్రమైన వేడితో అల్లాడుతున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు గణనీయంగా ఎక్కువ సంఖ్యలో వేడిగాలులు వీచే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా వైవిధ్యం మరింత పెరిగిందని పేర్కొంటు-న్నారు.

## అగ్ని ప్రమాదాలు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

– అగ్నిమాపాక శాఖ అధికారి ఐ కృష్ణమూర్తి



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** అగ్ని ప్రమాధాలపై నివారణ చర్యలపై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని నాగర్ కర్నూల్ అగ్నిమాపాక శాఖ అధికారి ఐ.కృష్ణ మూర్తి అన్నారు.అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ నాగర్ కర్నూల్ లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని స్థానిక అగ్నిమాపక అధికారి ఐ. కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ప్రజల ప్రాణాలను రక్షించడం కీలకమని,నివారణ కు ప్రజలందరూ అవగాహన పెంపొందించుకొని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తమై వ్యవహరించాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రజల బాధ్యత తప్పనిసరిగా ఉండాలని అగ్ని ప్రమాదాల నివారణకు పౌరులు అవగాహన పెంచే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రదేశాల్లో విపత్తు స్పందన సేవలను అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు.

## అల్వాలపాడు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

– ఫీల్డ్ అసిస్టెంట్‌కి తొత్తుగా ఉంటున్న మండల అధికారులు



**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్15:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం అల్వాలపాడు గ్రామంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి అంతులేకుండా అయిపోతుంది.అవినీతి విషయంలో గ్రామ ప్రజలు మండల అధికారి ఎంపిడిఓ కి ఈ విషయం తెలపడంతో చర్యలు తీసుకోకపోగా, ఫీల్డ్ అసిస్టెంట్ గురించి నిలదీయగా ఆ వ్యక్తిని మేము విధుల నుంచి తొలగించాము అని చెప్పడం జరిగింది.అయితే తీసివేసిన వ్యక్తి మళ్ళీ ఎలా పని చేపిస్తాడు అని అడగగా దానికి సరైన సమాధానము ఇవ్వటం లేదు.మండల అధికారి ప్రమేయం లేకుండా ఎవరు కూడా పనిచేయడానికి వీలు లేదు.మండల అధికారి, ఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల నుంచి తొలగించి, మేము అతనికి లెటర్ కూడా ఇచ్చినాము అని చెప్పడం జరిగింది.మీరు ఇచ్చిన లెటర్ మాకు చూపియండి అని ఎంపీడీవోని అడుగుగా చూపియడం లేదు. అంటే ఇదంతా అధికారుల సహకారంతోనే నడుస్తుంది అని క్లియర్ గా అర్థమవుతుంది అని గ్రామ ప్రజలు తెలియజేశారు. ఫీల్డ్ ఫీల్డ్ అసిస్టెంట్ చేస్తున్నటువంటి అవినీతి కి తావులేకుండా అయిపోతుంది.ఏమిటంటే గ్రామములో చదువుకున్నటువంటి విద్యార్థులు వాళ్ల పేర్లు మీద పనికి వెళ్లకపోయినా కూడా పనికి వెళ్లినట్లు హాజరు వేసుకొని డబ్బులు తీసుకోవడం జరుగుతుంది.అంత మాత్రమే కాకుండా టీచర్ పని చేస్తున్న వ్యక్తి మీద కూడా ఆవ్యక్తి పేరు నమోదు చేసుకొని ఆ వ్యక్తి ద్వారా డబ్బులు తీసుకోవడం జరుగుతుంది.ఇదంతా కూడా సమాచార హక్కు చట్టం కింద విషయం తెలిసింది.గ్రామ ప్రజలు కలిసి సమాచార హక్కు చట్టం కింద అప్లై చేసుకోగా అప్లై చేసుకున్న తర్వాత కొద్ది రోజుల తర్వాత సమాచార పత్రాలు గవర్నమెంట్ వాళ్లు ఇవ్వడంతో గ్రామంలో జరుగుతున్న అవినీతి బయటపడింది.ఇట్టి ఎంపిటిఓ మీద ఫీల్డ్ అసిస్టెంట్ మీద కలెక్టర్ చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇంతకుముందు కూడా కలెక్టర్ కి వీటి విషయంపై సమాచారం ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన లేదు ఇప్పుడు కూడా స్పందిస్తారా లేదా అన్న విషయంపై గ్రామ ప్రజలు వేచి చూస్తున్నారు.

## బీరెల్లి గ్రామ సెక్రెటరీ పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

– బీరెల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రభావతిపై చర్యలు తీసుకోవాలి
– రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున వ్యతిరేకంగా నడుస్తున్న గ్రామపంచాయతీ సెక్రెటర్

**గద్వాల( ప్రజా జ్యోతి)** ఏప్రిల్ 15:జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం,బీరెల్లిగ్రామ పంచాయతీ సెక్రెటరీ తమకు ఇష్టం వచ్చినట్టుగా ప్రవర్తిస్తూ ఉంటాది,గ్రామ ప్రజలు ఎవరైనా ప్రశ్నిస్తే ఎంపీడీవో ని అడగండి అని అంటుంది,ఎంపీడీవో మాకు ఈ కార్యక్రమాలకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదు,ఎ విషయం అడిగినా ఎంపీడీవోనే అడగాలి మీరు అంటాది మరి ఎంపీడీఓ ని అని అడుగుతే నువ్వు గ్రామములో ఎందుకు ఉన్నావు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.14 వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని గ్రామంలో ఇట్టి కార్యక్రమములకు ఉద్దేశపూర్వకంగా హాజరు కావడంలేదు,రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి మహనీయుని కార్యక్రమాలను ఉద్దేశపూర్వకంగా చేయడం లేదు అని బీరెల్లి గ్రామపంచాయతీ, కార్యదర్శి,ప్రభావతి ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని

## లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్







**గద్వాల ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సంపన్నులతో సమానంగా సన్న బియ్యాన్ని అందజేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. మంగళవారం కేటిదొడ్డి మండలం మల్లాపురం గ్రామంలో లబ్ధిదారుడు సురేష్ నాయక్ కుటుంబ సభ్యులతో గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ స్వయంగా సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అర్హత గల ప్రతి పేదవాడికి ఆరోగ్యకరమైన,రుచికరమైన ఆహారాన్ని అందించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. తద్వారా రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సన్న బియ్యం అందుతాయని అన్నారు.ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని పేర్కొన్నారు.పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని అన్నారు.పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు. సన్నబియ్యం లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఇంటికి కలెక్టర్, అధికారులు భోజనానికి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.సన్న బియ్యం పథకం ద్వారా రుచికరమైన భోజనం చేస్తున్నామని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారుడు తెలిపారు. అనంతరం కలెక్టర్, శాసన సభ్యులు గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు,తహసీల్దార్ హరికృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 'పది' మూల్యాంకనం

– సజావుగా నిర్వహించిన ఉపాధ్యాయులకు అభినందించిన డిఇఓ రమేష్ కుమార్





**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి జవాబుపత్రాల మూల్యాంకనం అత్యంత జాగ్రత్తగా ఈనెల 7వ తేదీన ప్రారంభమై మంగళవారంతో ముగిసిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మూల్యాంకన కేంద్రంలో చీఫ్ ఎగ్జామినర్లుతో డీఈవో రమేష్ కుమార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూజిల్లాలో మూల్యాంకనం ప్రశాంతంగా ముగిసిందని,ఎలాంటి అవరోధాలు లేకుండా అత్యంత పారదర్శకంగా పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని చెప్పారు.64 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 384 మంది సహాయ ఎగ్జామినర్లు,130 మంది స్పెషల్ అసిస్టెంట్స్ విధులకు హాజరై 1,34,503 జవాబు పత్రాలను మూ ల్యాంకనం చేసినట్లు వెల్లడించారు.ఎక్కడా ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పూర్తి చేశామని,సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.ఎన్నికలైనా, ఇంటింటి గణనైనా, పరీక్షలు,మూల్యాంకన అయినా అప్పగించిన ఏ విధులైన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యాశాఖకు మంచి పేరు ప్రతిష్టలను తేవడం చాలా సంతోషదాయకంమని డిఇఓ అన్నారు.ఇక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా గత 9 రోజులుగా మూల్యాంకన విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఇఓ రమేష్ కుమార్ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.చివరి మూల్యాంకన ప్రక్రియలో పాల్గొని రానున్న విద్యా సంవత్సరంలో పదవి విరమణ పొందనున్న సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, డి.రాజయ్య లను చీఫ్ ఎగ్జామినర్లను శాలువాతో సత్కరించారు.గత మూడు సంవత్సరాల నుండి లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలను మూల్యాంకన ప్రక్రియకు అప్పగించి సహాయ సహకారాలు అందిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ రాజును శాలువాతో సత్కరించారు. పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం చివరి రోజున రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 20482, హిందీ 19180, ఇంగ్లీష్ 11991, లెక్కలు 23406, ఫిజికల్ సైన్స్ 26100, బయోసైన్స్ 14088, సోషల్ 17616, ఒకేషనల్ 1604, తెలుగు రెండోవ సబ్జెక్ట్ 36 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు డిఇఒ డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.అత్యంత పకడ్బందీగ మూల్యాంకనం ప్రక్రియ జిల్లాలో సజావుగా సాగిందని డిఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఎసి రాజశేఖర్ రావు,అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య,కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు లతా,సత్యనారాయణ రెడ్డి,జె. శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య నరసింహులు,యంఈఓ భాస్కర్ రెడ్డి,వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ఏఐటీయుసీ, సీఐటీయు ట్రేడ్ యూనియన్

## జిల్లా సదస్సును విజయవంతం చేయండి

– ఏఐటీయూసీ సీఐటీయు సంఘాల పిలుపు



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 15 పజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళవారం సిఐటియు, ఏఐటియుసి సంఘాల జిల్లా సంయుక్త సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని వామపక్ష ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించి విజయవంతం చేయుటకు కృషి చేయాలని అదేవిధంగా అన్ని రంగాల అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, లోడింగ్ అన్ లోడింగ్ హమాలీలు, సివిల్ సప్లై హమాలీలు, అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు, సెకండ్ ఏఎన్ఎం లు, ఈసీ ఏఎన్ఎంలు, వ్యవసాయ మార్కెట్, చాట కూలీలు, లేబర్ లేబర్ అడ్డా కార్మికులు, జాతీయ ఉపాధి హామీ కార్మికులు, తదితర వగైరా కార్మికులు అందరూ జిల్లా వ్యాప్తంగా అదే అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బండి లక్ష్మీపతి,ఏఐటీయూసీ భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి,దాంగట్ల వెంకటస్వామి,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిహెచ్పిఎస్ ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు సురేష్, సుభాష్, ఏఐటీయూసీ నాయకులు గొర్ల సత్యం, బండి శీను తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు చర్చలో పార్లమెంట్ సాక్షిగా బీజేపీ అబద్ధాలు

- రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం
- దేశంలో హిందూ మతం ఒకటే ఉండాలని మోడీ సర్కార్ భావిస్తుంది
- ప్రజాస్వామికవాదులు మోడీ విధానాలను తిప్పి కొట్టాలి
- తప్పుడు ప్రచారంతో వక్ఫ్ బోర్డు పై నిందలు
- సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి ఎం.బాల్ నరసింహ
- మోడీది కుటిల నీతి
- ముస్లింల హక్కులను కాలరాయడమే బిజెపి లక్ష్యం
- ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్
- వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ నాగర్ కర్నూల్‌లో ఆందోళన






**నాగర్ కర్నూల్, (టౌన్) ఏప్రిల్ 15ప్రజా జ్యోతి** వక్ఫ్ సవరణ బిల్లు చర్చ సమయంలో పార్లమెంట్ సాక్షిగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం,బిజెపి దాని అనుబంధ పార్టీలు అబద్ధాలు చెప్పాయని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసేందుకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వ్యవహరిస్తుందని,ప్రజాస్వామికవాదులు మోడీ విధానాలను తిప్పి కొట్టాలని సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి,నాగర్ కర్నూల్ జిల్లా సమితి కార్యదర్శి ఎం.బాల్ నరసింహ అన్నారు.సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో మేరకు మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వక్ఫ్ బోర్డు చట్ట సవరణను నిరసిస్తూ అంబేద్కర్ కూడలిలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి ఎం. బాల్ నరసింహ మాట్లాడుతూ పార్లమెంట్ ఉభయ సభల చర్చలో భాగంగా బిజెపి దాని మిత్రపక్షాల మంత్రులు,ఎంపీలు మాట్లాడిన తీరు సమాజానికి తలవంపుగా భావిస్తున్నామన్నారు. ముస్లింలకు సంబంధించి దాతలు దానం చేసిన భూములపై కన్నేసిన మోడీ సర్కార్ కుటిల నీతితో ముస్లింలలోని పేదలకు మేలు చేస్తున్నామని గొప్పలు చెబుతూ బిజెపికి అంట కాగుతున్న బడా బాబులకు వక్ఫ్ ఆస్తులు కట్టబెట్టడమే లక్ష్యంగా ఈ చట్ట సవరణకు పాల్పడిందని అన్నారు.దేశంలోని దేవాదాయ భూములను,ఆస్తులను పరిరక్షించడానికి ఉన్న విధంగానే ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ భూములను పరిరక్షించడానికి ఒక బోర్డు అనాదిగా చట్టబద్ధంగా ఉందన్నారు.తిరుమల తిరుపతి లాంటి దేవస్థానాల తోపాటు దేశంలో అనేక పేరుగాంచిన ఆలయాలు ఉన్నాయని ఆయా ఆలయాల కమిటీలలో హిందూ యేతరులను నియమిస్తారా!అలా చేయనప్పుడు ముస్లింలకు సంబంధించిన ధార్మిక సంస్థలలో హిందువుల భాగస్వామ్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు.ఇది కేవలం ముస్లిం సమాజాన్ని అనుగదొక్కడానికే నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రగా భావిస్తున్నామని ఆరోపించారు. రాజ్యాంగం దేశంలోని పౌరులకు మతాలకు కల్పించిన హక్కులను హరించడం సరికాదని సూచించినందుకు భిన్నంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. మతోన్మాదంతో విర్రవీగుతున్న నరేంద్ర మోడీ దేశంలో హిందూ మతం అనేది ఒకటే ఉండాలనే సిద్ధాంతంతో ముందుకు వెళున్నారని అందులో భాగమే ఈ వక్ఫ్ సవరణ చట్టమని ఆయన అభివర్ణించారు. దేశంలో అన్నదమ్ముల మాదిరిగా కలిసిమెలిసి ఉంటున్న ప్రజల మధ్య చిచ్చు రేపడానికే ఇలాంటి చట్టాలు తీసుకువస్తున్నారని,పార్లమెంట్ లో చర్చ సందర్భంగా వక్ఫ్ బోర్డు వారు ఏ భూమి తనదని చెప్తే అది వారికే చెందుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు ఎక్కడ కూడా ఇలాంటి ఒక్క ఘటన కూడా జరగలేదని అన్నారు.సిపిఐ అనుబంధ సంస్థ అయిన ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకు రావడంలో దురుద్దేశం దాగి ఉందన్నారు. వక్ఫ్ ఆస్తులపై కన్నేసిన నరేంద్ర మోడీ తన కనుసనల్లో ఉన్న మీడియా సోషల్ మీడియాను ఉపయోగించుకొని తప్పుడు ప్రచారం చేయించి ఈ బిల్లుకు రూపకల్పన చేశారని ముఖ్యంగా ఎన్డీఏకు పూర్తిస్థాయిలో మెజార్టీ ఉన్న సమయంలో ఇలాంటి బిల్లులు తీసుకురాకుండా మిత్రపక్ష పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్,చిరాగ్ పాస్వాన్ లాంటి వారి మద్దతుతో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం వారిని బదనాం చేయడానికి ఈ నెపమంతా వారిపై నెట్టడానికి కుట్రపూరితంగా వ్యవహరించిన మిత్రపక్ష పార్టీలు కళ్ళు మూసుకొని బిల్లుకు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటన్నారు.వక్ఫ్ సవరణ చట్టం లోని 6 చట్టాల సవరణలను దాని ద్వారా జరిగే నష్టాలను ఫయాజ్ కళ్ళకు కట్టినట్లు వివరించారు. నరేంద్ర మోడీ విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చంద్రబాబు నాయుడు నితీష్ కుమార్ లాంటి వారికి ముస్లిం సమాజంతో పాటు సామాజిక భావాజాలం కలిగిన ప్రతి ఒక్కరు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి అధ్యక్షత వహించి ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను తీవ్ర స్థాయిలో దుయ్య బట్టారు. ముస్లిం సంఘాల బాధ్యులు మహమ్మద్ ఇబ్రహీం, షేక్ యాకుబ్ బావజీర్, ఖాజా బాబా, మహమ్మద్ నిజాం, నసీర్ తదితరులు మాట్లాడుతూ ముస్లింల హక్కులను హరించడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకొని వచ్చిందని ఆరోపించారు. ఒక సవరణ చట్టాన్ని ఒప్పుకునేదే లేదని దానిని రద్దు చేసే వరకు పోరాటం సాగిస్తామని వారు ప్రతిజ్ఞ బునారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు కృష్ణాజి, రవింధర్,బొల్లెద్దుల శ్రీనివాసులు,కుక్కదిన్ బాల మురళి,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బిజ్జా శ్రీనివాసలు,న్ఇన్సాఫ్ జిల్లా నాయకులు ఎండి. యూసుఫ్,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేసు మల్ల శివకృష్ణ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు గౌడ్,సిపిఐ మైనారిటీ నాయకులు ఎండి. ఖాజా,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి,ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు షేక్ ఫరీద్ అహ్మద్,ఖాజు బాబా, ముస్తాఖ్ అహ్మద్,మహమ్మద్ అలీ,అనీస్, సయ్యద్ అహ్మద్,మహమూద్ అలీ,మహమ్మద్ ఖాజా,మహమ్మద్ సుల్తాన్,మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ జాఫర్,మహమ్మద్ జహంగీర్ లతోపాటు ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రిసెప్షన్ వేడుకకు హాజరైన

## బాసు హనుమంతు నాయుడు

**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:** గద్వాల్ కేంద్రంలోని కేఎస్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన రిసెప్షన్ వేడుకకు హాజరైన గద్వాల



బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాస్ హనుమంత నాయుడు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట, గంజిపేట రాజు, శ్రీరాములు, రామకృష్ణ, తిమ్మప్ప గౌడ్, మధుసూదన్ గౌడ్, సత్యం, వీరేష్ గౌడ్, నరసింహులు, చిన్న, కామేష్, అంజి మరియు తదితరులు ఉన్నారు.

### నేడు నాగర్ కర్నూల్‌లో

## ఉచిత కంటి చికిత్స శిబిరం



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో నేడు (16– బుధవారం) ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట్ దాస్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9 గంటల నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఎనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు తెలిపారు.రోగులను ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఎనుగొండకు పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుకొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని,ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556 లో సంప్రదించాలన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

- సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం
- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జైలు శిక్ష
- మరికొందరికి జరిమానా విధింపు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):




మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష,రూ.2000 జరిమానా విధిస్తూ సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి రమణ తీర్పు చెప్పినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ సూర్యాపేటలో పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా ఆరుగురు పట్టుబడ్డారు.వారిని కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి రెండు రోజుల జైలుశిక్ష మరియు జరిమానా మిగతా వారికి రూ.1500 జడ్జి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి ఎవరైనా వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు.గత నెల రోజుల నుండి డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా పట్టు బడిన వారిని కోర్టులో హాజరుపరచగా 6 మందికి జైలు శిక్ష జరిమానా మరియు 62 మందికి జడ్జి జరిమానా విధించినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు.

## అభిమానుల మధ్య ఘనంగా ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

భువనగిరి, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ,న్యాయవాది జిల్లా కోర్టు గ్రంధాలయం,కార్యదర్శి,సామ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణం లోని,క్లబ్ పక్కన ఆయన కార్యాలయం లో అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించడం







జరిగింది.పలువురు,కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి ఘనంగా జన్మదిన,శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా ప్రముఖ న్యాయ వాది సామ రాజేందర్ రెడ్డి, వద్ద,న్యాయం పొందిన కక్షిదారులు మరియు, అభిమానులు మాట్లాడుతూ పేద ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండ కేసులను వాదిస్తూ పేద ధనిక,తేడా లేకుండా తన వాక్చాతుర్యంతో అందరికి అందరికి,సత్వర న్యాయం అందజేస్తున్న,న్యాయ వాది,సామ రాజేందర్ రెడ్డి నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకో వాలని మనసారా దీవించారు. అలాగే, మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ ఎస్సి,ఎస్టీ,బీసీ మైనారిటీ వర్గాలకు అండగా ఉంటూ మరియు,ప్రజా సమస్యల పై ఎప్పటికప్పుడు స్పందిస్తూ కక్షిదారులకు సత్వర న్యాయం అందజేస్తున్నారని అన్నారు. చాలా కేసుల్లో గెలిచి తన సత్తా చాటుతున్నారని,ఇటువంటి పేద ప్రజల.శ్రేయస్సు కోరే న్యాయవాది ఇంకా ముందుకు వెళ్లి సత్వర న్యాయం అందజేయాలనీ కోరారు. అదే విధంగా ఎండీ ఆసిఫ్ ఆధ్వర్యంలో సహృదయ అనాధాశ్రయంలోఅన్నదానం నిర్వహించడం జరిగింది ఈ జన్మదిన వేడుకల్లో రమేష్,ముదిరాజ్, కిట్టు,అంజద్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమరీ హెల్త్ సెంటర్ ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ, డాక్టర్ శిల్పిని

యాదాద్రి,ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):

యాదగిరిగుట్ట లోని ప్రైమరీ హెల్త్,సెంటర్ తో పాటు ఆయుష్మాన్ హెల్త్ సెంటర్ ను సందర్శించిన యాదాద్రి, భువనగిరి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ శిల్పిని,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం ఎండలు,తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు ఏ విధంగా ఉండాలి.వడ దెబ్బ తగిలి ఆసుపత్రి కి, వచ్చే రోగులకు



ఎటువంటి వైద్య సదుపాయాలు కల్పించాలో ఆసుపత్రి సిబ్బంది కి సలహాలు, సూచనలు అందజేశారు.అదే విధంగా ఆసుపత్రి కి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలని అన్నారు.వడ దెబ్బ తాకిన వారికి ఓ ఆర్ ఎస్ అందజేయాలనీ ఆసుపత్రి లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.అదే విధంగా ప్రతి ఆసుపత్రి కి వచ్చే రోగుల వివరాలను డాట ఎంట్రీ ఆపరేటర్ మరియు వైద్య అధికారికి,అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఆన్ లైన్ డాటా ఆఫ్ లైన్ డాటాను పరిశీలించారు. అలాగే డాక్టర్ లు సిబ్బంది,తో సహా అందరు సమయానికి హాజరై సేవలు అందించాలని,ఒకవేళ ఏదైనా జరిగితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ్ కార్యక్రమం

చిట్యాల ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)

చిట్యాల మండలము ఎలికట్టే గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సిమంతాలు నిర్వహించడం జరిగింది. అనంతరం అంగన్వాడి టీచర్లు యు మంగమ్మ,ఏం సరిత లు మాట్లాడుతూ పోషక విలువలు



ఉన్నటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు.మొదటి 1000 రోజులు పిల్లలు ఎదుగుదలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని గ్రామీణ ప్రాంతాలలో ఏ కాలంలో దొరికే ఆహార పదార్థాలు ఆ కాలంలో తీసుకోవాలని ఎక్కువ ప్రోటీన్స్ మినరల్ విటమిన్స్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని స్థానికంగా దొరికే కూరగాయలు ఆహార పదార్థాలు తీసుకోవాలని అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం రిబ్కా, ఆశా వర్కర్లు విజయ,కవిత గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన రాష్ట్ర ఆహార కమిషన్

### చౌక ధర దుకాణాలు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల తనిఖీ

### ఆయా పథకాల అమలుపై లబ్ధిదారులతో ముఖాముఖి.. సంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్

నల్గొండ ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):

రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సభ్యులు శారద, భారతి, జ్యోతిలు మంగళవారం నల్గొండ జిల్లా, గిరిజన ప్రాంతమైన కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జాతీయ ఆహార భద్రత చట్టం - 2013 అమలు తీరును బాగానే ఉన్నాయా, లబ్ధిదారులు సన్న బియ్యం పట్ల ఎలా స్పందిస్తున్నారని, కమిషన్ సభ్యులు డీలర్ కిషోర్ ను ప్రశ్నించారు. ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే ఫిర్యాదు చేసేందుకు నోడల్ అధికారి ,ఇతర అధికారుల పేర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారా, ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారా, అని అడిగారు. తన దుకాణానికి కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని గర్భినీ స్త్రీలు ఎంతమంది ఉన్నారని, ప్రతిరోజు క్రమం తప్పకుండా పిల్లలు, గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం కోసం కేంద్రానికి వస్తున్నారా, ఎలాంటి పౌష్టికాహారాన్ని ఇస్తున్నారని గుడ్డు సైజు బాగుందా? పౌష్టికాహారం ఇక్కడే తింటున్నారా లేక ఇంటికి తీసుకెళ్తున్నారా......? పాలు, గుడ్లు, అన్ని పిల్లలు ఇబ్బందులు పడకుండా వారి పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, గర్భిణీ, బాలింతలు వారి సమస్యలను తీర్చేందుకే ఫుడ్ కమిషన్ ఉందని తెలిపారు. అనంతరం కమిషన్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను సందర్శించి వంటగదిని మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు .ఎంతమంది విద్యార్థులు ఉ





పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషన్ ఒక చౌక ధర దుకాణాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ,హాస్టల్ ను తనిఖీ చేశారు. ఆయా ప్రభుత్వ సంస్థల తనిఖీ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల పౌష్టికాహారం విషయంలో ఎలాంటి సమస్య రాకుండా చూసుకోవాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల తనిఖీ సందర్భంగా విద్యార్థులకు విద్యతో పాటు, క్రీడలపట్ల శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు చెప్పారు. పాఠశాలల్లో పెరటి తోటలు పెంచాలని అన్నారు. ముందుగా కొండ మల్లేపల్లి పాల శీతలీకరణ కేంద్రంలోని విశ్రాంతి గృహం వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా సీనియర్ అధికారులు కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కమిషన్ మండల కేంద్రంలోని 3 వ నెంబర్ చౌకధర దుకాణాన్ని తనిఖీ చేసి బియ్యం, రేషన్ సరుకుల సరఫరా గురించి ఆరా తీశారు. స్టాక్ ఎంత ఉందని, రికార్డ్స్ నిర్వహిస్తున్నారా, తూకం ఎలా ఇస్తున్నారు. సన్న బియ్యం లో నూకలు ఏమైనా వస్తున్నాయా, బియ్యం 196 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రతినెల కేటాయించడం జరుగుతుందని, అయితే దొడ్డు బియ్యం ఉన్నప్పుడు వాటిని పంపిణీ చేసేందుకు కనీసం 15 రోజులు పట్టేదని, కానీ సన్న బియ్యం వచ్చిన తర్వాత కేవలం 4 రోజుల్లోనే బియ్యం మొత్తం పంపిణీ పూర్తయిందని, సన్న బియ్యం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఎలాంటి నూకలు రావట్లేదని, మంచిగానే వస్తున్నాయని బాగానే ఉందని తెలిపారు. అక్కడే ఉన్న సన్న బియ్యం లబ్ధిదారులు శ్రీనివాస్ తో కమిషన్ సభ్యులు ముఖాముఖి మాట్లాడారు. తాను ఈ నెల 24 కిలోల సన్న బియ్యం తీసుకున్నానని, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, పాత బియ్యం లాగే సన్న బియ్యం ఉన్నాయని, ఇవే బియ్యం బయట 50 రూపాయలకు దొరుకుతున్నాయని, ఇలాంటి బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం పేదవాడికి చాలా సంతోషమని, బియ్యం పంపిణీ లో ఎలాంటి సమస్యలు లేదని, డీలర్ సైతం ఎలాంటి ఇబ్బందులకు గురి చేయటం లేదని శ్రీనివాస్ కమిషన్ కు తెలియజేశారు. ఆ తర్వాత కమిషన్ కొండమల్లేపల్లి మండలం దోనియాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలతో ముఖాముఖి మాట్లాడారు. అంగన్వాడి సక్రమంగా ఇచ్చారా...... లేక ఏమైనా సమస్యలు ఉన్నాయా..... రోజు ఇస్తున్నారా..... అని అడిగారు. కాగా ఈ కేంద్రంలో 14 మంది పిల్లలకు మంగళవారం 10 మంది హాజరయ్యారని, 6 గురు గర్భిణీ స్త్రీలకు గాను, ముగ్గురు హాజరయ్యారని, పాలు, గుడ్లు, పండ్లు ఇక్కడే ఇవ్వడం జరుగుతుందని, ప్రతిరోజు వీటిని పంపిణీ చేస్తున్నామని నిర్వాహకురాలు బుచ్చమ్మ తెలుపగా..... . గర్భిణీ స్త్రీలతో కమిషన్ సభ్యులు మాట్లాడి నిర్ధారణ చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు పాలు, కందిపప్పు, తనిఖీ చేశారు. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఒక్కరికోసం పెద్ద పాల ప్యాకేట్ విప్పడం వల్ల పాలు వృధా కాకుండా చిన్న ప్యాకెట్లు ఇస్తే అందరికీ సరిపోయే విధంగా ఏర్పాటు చేయవచ్చని, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం పిల్లలతో బారు ముఖా ముఖి మాట్లాడి రైమ్ పాదించుకొన్నారు. బరువు తక్కువ ఉన్నారని......? ఎంత వండుతున్నారని.....? రికార్డులు నిర్వహిస్తున్నారా....? ఎన్ని కిలోలు వండారు.....? అని వంటవారిని అడిగారు. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు, శారీరక శ్రమ ఉండే విధంగా ఆటలాడించాలని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే వారు ఏదైనా సాధించడానికి ఉంటుందని, శారీరక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని, పాఠశాలలో బడి తోటను పెంచాలని, ఆహార భద్రత అధికారితో అప్పుడప్పుడు వంటలను తనిఖీ చేయించాలని సూచించారు. ఆ తర్వాత కమిషన్ సభ్యులు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్ ను, మధ్యాహ్నం భోజనం, వంట సరుకులు తనిఖీచేశారు. గుడ్లు సరిగా ఇస్తున్నారా.......? రికార్డులు నిర్వహిస్తున్నారా.....? అని అడిగారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి , డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జెడ్పి సీఈవో కొండమల్లేపల్లి ప్రత్యేక అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి హరీష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణ వేణి, డీఈఓ బిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తహసిల్దార్ అన్వర్, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, తదితరులు కమిషన్ వెంట ఉన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థలు

చండూరు, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):

చండూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రెండు పూటల బడులు నిర్వహిస్తున్నాయని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి ఆరోపించారు. మార్చి 15వ తారీకు నుంచి ఏప్రిల్ 23 వరకు ప్రభుత్వం వేసవికాలం కారణంగా ఒంటిపూట బడులు నిర్వహించాలని నిబంధన ఉన్నప్పటికీ ఆ యొక్క ప్రభుత్వ నిబంధనను తుంగలో తొక్కి అధికారుల అండదండలతోటి మండల కేంద్రంలో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్, గీతా విద్యాలయం, గాంధీజీ విద్యాసంస్థలు, సన్ షైన్ విద్యాసంస్థలు మూకుమ్మడిగా తమకు ఎవరు అడ్డు లేదన్నట్టుగా రెండు పూటల బడులను యదేచ్చగా నిర్వహిస్తూ, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎలా నడుపుతున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే ఏం చేసుకుంటారో చేసుకో పోండి అని,జిల్లా విద్యాధికారులే మా చేతుల్లో ఉన్నారని బహిరంగంగా హెచ్చరిస్తున్నారని ఆయన తెలియజేశారు. స్థానిక విద్యాసంస్థల యాజమాన్యాల చేతుల్లో విద్యాధికారులు పనిచేస్తున్నారని విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోకుండా నడి ఎండలో సైతం రేకుల కింద కూర్చోబెట్టి పరీక్షల పేరుతోటి బలవంతంగా విద్యార్థుల మీద యాజమాన్యాలు రుద్దుతుంటే అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని ఆరోపించారు. యాజమాన్యాలు ఫీజుల పేరుతోటి విద్యార్థులను సైతం ఎండలో నిల్చోబెట్టి తల్లిదండ్రులకు ఫొటోస్ పెట్టడం చాలా దుర్మార్గమైనటువంటి చర్య అని అన్నారు. అంతేకాకుండా ర్యాంకుల పేరుతోటి యాజమాన్యాల స్వలాభం కోసం పిల్లలను మానసిక ఒత్తిళ్లకు లో చేసి విద్యార్థులు సెకండ్ తరగతుల్లోనే కనుచూపు తగ్గిపోయి అనేకమంది కంటిచూపు సమస్యతోటి బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బే వ్యాపారంగా యాజమాన్యాలు విద్యాసంస్థలు నిర్వహిస్తున్నాయని ఏమాత్రం కూడా విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోకుండా నిరంకుశంగా ఏమాత్రం మానవత్వం లేకుండా ఈ యొక్క యాజమాన్యాలు వ్యవహరిస్తుంటే స్థానిక మండల,జిల్లా




అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తూ ఉండటం సరైనటువంటి పద్ధతి కాదని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఈ యొక్క ప్రైవేటు విద్యాసంస్థల మీద అధికారులు స్పందించి రెండు పూటల బడులు ఎలా నిర్వహిస్తున్నారని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అధికారుల కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొడ్డుపల్లి నరేష్, గణేష్, శివ, రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు ఈవో శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి నాలుగు నెలల 15 రోజులకోసారి హుండీ ఆదాయాన్ని లెక్కించను న్నట్లు తెలిపారు.మంగళవారం లెక్కించిన హుండీ ఆదాయం 4,53,390 రూపాయలు వచ్చినట్లు చెప్పారు.ఈ హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలో ఆరోగ్యలక్ష్మి భోజనం చేయాలి

చిట్యాల ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)

చిట్యాల మండలం నేరడ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మేకల



వెంకటేశ్వరరావు, ఎం ఎల్ హెచ్ పి భవాని పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలకు వెయ్యి రోజులో తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఇచ్చే ఆహార పదార్థాలు తీసుకోవాలని అలాగే ఆకుకూరలు కూరగాయలు పండ్లు పాలు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వీటి ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. ప్రతి గర్భిణీ 10 నుంచి 12 కేజీల బరువు పెరగాలని తెలిపారు గర్భిణీ స్త్రీలు అంగన్వాడి ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి భోజనము చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ,కారోబార్ ముషం శ్రీనివాస్,అంగన్వాడీ టీచర్లు పి అలివేలు మంగ,వి సుజాత,కే జ్యోతి,కే నాగరాణి,ఆశా వర్కర్లు వి సైదమ్మ,వి నాగమణి,బి వసంత, గర్భిణీ స్త్రీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో దొడ్డి కొమరయ్య చిత్ర నిర్మాణం అభినందనీయం


### పేటలో సాయుధ పోరాట వీరులను యాది చేసుకున్న చిత్ర యూనిట్

### భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన ప్రజా సంఘాల నాయకులు


### మొట్టమొదటిసారిగా ప్రజల సహకారంతో నిర్మిస్తున్న దొడ్డి కొమరయ్య చిత్రం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):

తెలంగాణ సాయుధ పోరాటమే ఇతివృత్తంగా దొడ్డి కొమరయ్య



జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని చిత్ర నిర్మాణం చేయడం అభినందనీయమని ప్రముఖ వైద్యులు,అడ్డగూడూరు ఉండ్రుగొండ దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తియాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు అన్నారు.దొడ్డి కొమరయ్య జీవిత చరిత్ర చిత్ర నిర్మాణంలో భాగంగా మంగళవారం చిత్ర యూనిట్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి విగ్రహం వద్ద చిత్ర పోస్టర్ను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.తెలంగాణ సాయుధ పోరాట రథసారథి భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి అని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట యోధులను గుర్తు చేస్తూ దొడ్డి కొమరయ్యపై చిత్ర నిర్మాణం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. దొడ్డి కొమరయ్య మరణం చాకలి ఐలమ్మ పొలంతో ముడిపడి ఉందని ఆమె ధాన్యం రాశులకు యాదగిరిరావు, క్రిష్ణమూర్తి దళాలు కాపాలా కాసాయని గుర్తు చేశారు.చాకలి ఐలమ్మ ధాన్యంకు కాపాలా కాసే క్రమంలో తుపాకీ కాల్పులకు దొడ్డి కొమరయ్య అక్కడికక్కడే ప్రాణాలు వదిలిన ఆనాటి ఘట్టాలను తెరకెక్కించడం అభినందనీయమన్నారు.దొడ్డి కొమరయ్య చిత్రాన్ని ప్రజలంతా ఆదరించాలని కోరారు.సినిమా డైరెక్టర్ సేనాపతి మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ చిత్రాన్ని ప్రజల నిర్మిస్తున్నారని,తెలంగాణలోని 243 కులాలను ఏకం చేస్తూ ప్రతి జిల్లాకు 26 మంది చొప్పున 10 వేల రూపాయలు వసూలు చేస్తూ కోటి రూపాయల బడ్జెట్ తో ఈ చిత్ర నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, చల్లమల్ల నర్సింహ్మా, భూపతి నారాయణ, మల్లు నాగార్జునరెడ్డి, కొత్తపల్లి శివకుమార్, ముల్కలపల్లి



రాములు, తప్పెట్ల శ్రీరాములు, జె.నరసింహరావు, వజ్జ వీరయ్య, కొడి సైదులు, కోడి లింగయ్య, బయ్య మల్లికార్జున్, మన్నె యాదగిరి తదితరులు ఉన్నారు.

## తల్లి కొడుకు బావిలో దూకి ఆత్మహత్య

చిలుకూరు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):

చిలుకూరు మండలం కొత్త కొండాపురం గ్రామానికి చెందిన తల్లి కొడుకుల మృతి



బుడిగం వీరమ్మ, భర్త (లేట్) బిక్షమయ్య 65 సంవత్సరాలు, కొడుకు బుడిగం నాగేశ్వరరావు 43 సంవత్సరాలు, అను ఇతను మూగీ అతను కావడం వల్ల మనస్తాపం చెంది ఎవరు లేనీ రాత్రి సమయంలో దొంగర వెంకటేశ్వర్లు యొక్క వ్యవసాయ బావిలో దూకి చనిపోయినారు. గత రెండు రోజుల క్రితం బుడిగం వీరమ్మ యొక్క అన్న దొంగరి నాగేశ్వరరావు చనిపోవడం కారణంగా మమ్మల్ని ఎవరు చూసుకుంటారు అనే ఉద్దేశంతో మమ్మల్ని ఎవరు పట్టించుకుంటారు అని, ఆరోగ్యం సహకరించినందున చనిపోయినట్లు తెలుస్తుంది.

# బాన్సువాడలో గులాబీ జెండా ఎగురవేస్తాం

– బీఆర్ఎస్ కార్యకర్తల జోలికొస్తే ఖబర్దార్ – ఎమ్మెల్సీ కవిత



**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 15.** బాన్సువాడలో గులాబీ జెండా ఎగురవేస్తామని, బీఆర్ఎస్ పార్టీని మోసం చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బాన్సువాడ పట్టణంలో మంగళవారం ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ మహాసభ సందర్భంగా బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రజతోత్సవ మహాసభకు ఇంటికొకరు చొప్పున తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మాట తప్పే ప్రభుత్వమని, ఇక్కడి నాయకులు డబ్బు కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వలస వెళ్లారని ధ్వజమెత్తారు. బాన్సువాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, కార్యకర్తల జోలికి ఎవరొచ్చినా ఊరుకోనని హెచ్చరించారు. నేను కొంచెం రౌడీనే తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తి లేదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు అరాచకం చేయలేదని, ప్రజలకు మంచి, అభివృద్ధి చేశామన్నారు. కొందరు పార్టీ మారినంత మాత్రాన మా కార్యకర్తలకు భయపట్టిస్తే భయపడేది లేదని హెచ్చరించారు. 15 నెలలోనే ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని అన్నారు.

**త్వరలోనే బాన్సువాడలో ఉప ఎన్నిక**

**– మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, ఆశన్నగారి జీవన్ రెడ్డి**

త్వరలోనే బాన్సువాడకు ఉప ఎన్నిక రావడం ఖాయమన్నారు. పోచారం ఘోరంగా ఓడడం, డిపాజిట్లు కూడా గల్లంతు కావడం, ఊసరవెల్లి రాజకీయాలలో ఆరితేరిన పోచారాన్ని బాన్సువాడ ప్రజలు ఓడకొట్టడం ఖాయమన్నారు. కెసిఆర్ పాలన స్వర్ణ యుగం అయితే.. రేవంత్ రెడ్డి పాలన దరిద్ర పాలన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్, సాయిబాబా, మోచి గణేష్, రమేష్ యాదవ్, శివ సూరి, బోడ చందర్, గౌస్, చందు, మహేష్, ఆనంద్ గౌడ్, సాయిలు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## 17న బిబి పేటలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 15.** వాసవి క్లబ్ బిబిపేట భవనంలో ఈనెల 17 గురువారం రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆర్ వి ఎం హాస్పిటల్, ములుగు వాసవి క్లబ్ బిబిపేట వీటి ఠాకూర్ మెమోరియల్ వారి సహకారంతో మెగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బాశెట్టి నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు , ఆరోగ్య శిబిరం కరపత్రికను గ్రామపంచాయతీ బీబీపేట ఆవరణలో వాసవి క్లబ్ అంతర్జాతీయ కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్ పంచాయతీ కార్యదర్శి రమేష్, ఆర్ వి ఎం ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ సంతోష్, మురళి ఆవిష్కరించారు. ఈ శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, వారికి ఉచితంగా మందులు, ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి మరుసటి రోజు వారి బస్సుల్లో ఆర్ వి ఎం ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్లు , పరీక్షలు నిర్వహించగలరు, ఈ సదవకాశాన్ని బిబిపేట చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ప్రకటన లో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వచ్చిన హామీలను అమలు చేయాలి

– వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 15.** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 19న హైదరాబాద్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని ప్రతి మండలం నుండి వికలాంగులు పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశం అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమే మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి జిల్లావ్యాప్తంగా ఉన్న వికలాంగులు ఈ కార్యక్రమానికి వచ్చే విధంగా కృషిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి వికలాంగునికి 6000 రూపాయల పింఛన్ ఇవ్వాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకునే నిర్ణయం జరుగుతుందని కావున ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లాలోని మండల, గ్రామాల నుండి అధిక సంఖ్యలో వికలాంగులు తరలిరావాలన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ప్రతి నియోజకవర్గ బాధ్యులు ప్రతి నియోజకవర్గము నుండి అత్యధికంగా వికలాంగులను తీసుకురావాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కోల బాల్ రాజ్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నహీముద్దీన్, అమీద్ బాయి, నారెడ్డి రాజిరెడ్డి, చిన్నకాంతం తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల అవుట్ సోర్సింగ్ బాధితులతో త్వరలో నిరహార దీక్షలు

– బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజ్,
గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్ నాయక్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 15.** మెడికల్ కళాశాల అవుట్ సోర్సింగ్ బాధితులతో త్వరలో నిరహార దీక్షలు చేపట్టనున్నట్లు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ నాయక్ లు అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఇటీవలె జరిగిన మెడికల్ కళాశాల ఔట్ సోర్సింగ్ అవకతవకలపై విచారణలో జాప్యం కారణంగా త్వరలోనే అర్హత కలిగి ఉద్యోగం రాని బాధిత అభ్యర్థులతో నిరాహార దీక్షలు చేపట్టబోతున్నామని తెలిపారు. కలెక్టర్ కి గత 18 రోజుల క్రితం బాధిత అభ్యర్థులతో కలిసి వినతిపత్రం ఇస్తే విచారణ చేస్తామని చెప్పడం జరిగిందనీ, వారం క్రితం ప్రజావాణి లో ఇవ్వడం జరిగిందని,అయినా ఇప్పటి వరకూ ఎలాంటి న్యాయం జరగలేదు అన్నారు. అన్ని ఋజువులతో సహా కలెక్టర్ కి సమర్పించిన తరవాత కూడా విచారణలో జాప్యం జరగడం దారుణమన్నారు. గత మెడికల్ కళాశాల నోటిఫికేషన్ లో 38 శాతం ఉన్న అభ్యర్థికి మ్యాన్ పవర్ ఏజెన్సీ నోటిఫికేషన్ మెరిట్ లిస్టులో 72 శాతం రావడమే వాళ్ళ అవినీతికి నిదర్శనం. అలాగే ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్ ఒరిజినల్ లో ఉన్న డేట్, జిరాక్స్ కాపీలో లేకపోవడం అనేది ఏజెన్సీ చేతివాటం బయటపడుతుందన్నారు. ఉపాధి కల్పనాఅధికారి ని అడిగితే మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మ్యాన్ పవర్ ఏజెన్సీ వాళ్లకు షోకాజ్ నోటీస్ లు వెళ్ళాయనీ విచారణ చేపడుతున్నామని,ఇంకా వాళ్ళ నుండి ఎలాంటి వివరణ రాలేదని చెప్పడం జరిగిందన్నారు.అన్ని ఋజువులతో సహా చూపెట్టినా కూడా విచారణలో ఇంకా జాప్యం కారణంగా అర్హత కలిగిన అభ్యర్థులకు న్యాయం జరగకుంటే త్వరలోనే నిరాహార దీక్షలు చేపడుతున్నామని,అప్పటికి న్యాయం జరగకపోతే ఆమరణ దీక్షకు సైతం పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లావుడ్య రవి, అరవిందు, సంజయ్,గణేష్,రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 15.** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని, రాష్ట్రాలు ఆమోదించిన బీసీ కులగణను కేంద్రం ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అత్యధిక గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ఆర్థిక రిజర్వేషన్లు కాదని సామాజిక రిజర్వేషన్లు కావాలని ఉందని బిజెపి ప్రభుత్వం అగ్రవర్ణాల కోసం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ తీసుకువచ్చి సామాజిక రిజర్వేషన్లు చేయమంటే మోకాలు అడ్డుతుందనరు. ఢిల్లీలో ఇప్పటివరకు జరగని అతిపెద్ద బిసి పోరుగర్జనపై దేశం చర్చిస్తుందన్నారు. ఈ పోరుగర్జనకు 18 రాష్ట్రాల ఎంపీలతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి సైతం రెండు గంటల పాటు బీసీపూర్ గర్జనలో పాల్గొన్నారన్నారు. బీసీ బిల్లు పాక్షికంగా అమలైన పూర్తిగా అమలు కావాలంటే పార్లమెంటులో నిర్ణయం జరగాలని రాష్ట్రాలు చేసిన చట్టానికి కేంద్రం ఆమోదం తెలపాలని ఉన్న కేంద్ర ప్రభుత్వం బిజెపి బీసీ కులగరణకు ఒప్పుకోవడం లేదని బీసీ కులగలను చేస్తే అందులో ముస్లింలు ఉంటారని ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తామని వంక పెడుతుంది అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించినప్పుడు ఏకగ్రీవంగా అన్ని పార్టీలు ఒప్పుకున్నాయని అందులో బీజేపీ సైతం ఉందని ఢిల్లీకి వెళ్లేసరికి ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం ఆ బిల్లును ప్రతిపాదించడం లేదని, బిజెపి నినాదం ఒకే దేశం, ఒకే న్యాయం, ఒకే ఎన్నికలు తదితర నినాదాలున్న బిజెపి రాష్ట్రాల్లో బిజెపి నాయకులు ఒప్పుకున్న కేంద్రంలో ఒప్పుకోకపోవడంపై బీజేపీ ద్వంద ధోరణి బయట పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన బిల్లును గవర్నర్ ఆమోదించాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏ తీర్మానం అయితే చేస్తారో ఆ తీర్మానాన్ని మూడు నెలల్లో గవర్నర్ ఆమోదించాలని సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చిందన్నారు. అంబేద్కర్ విగ్రహాలను పాలతో పాలాభిషేకం చేసిన నీళ్లతో కడిగిన అతని ఆశయాలు అమలు జరగనప్పుడు అవన్నీ వృధా అని ఆశయాలను సాధించినప్పుడే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో బిసి కులగరణ చేయాలని బిజెపి నాయకులే చెప్పారని ఇప్పుడు బిజెపి అధికారంలోకి వచ్చాక బీసీ కుల గణనపై మాట మార్చడం బిజెపి పార్టీకే తగ్గిందన్నారు. కేంద్ర బిజెపికి సపోర్ట్ గా ఉన్న ఆంధ్రప్రదేశ్లో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారని అది ఏ విధంగా అమలు అమలు చేస్తున్నారో బిజెపి ప్రభుత్వం చెప్పాలన్నారు. బీసీ బిడ్డను అంటున్న ప్రధాని బీసీలకు ఏం చేశారు..భారత ప్రధాని తనకు ఎక్కడైనా అవమానం జరిగితే తాను బీసీ బిడ్డనని అందుకే అవమాన పరుస్తున్నారని అంటాడని అలాంటి వ్యక్తి తన బీసీల కోసం ఏం చేశారో ఒకసారి చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల కోసం 20700 కోట్లు కేటాయిస్తే 70 కోట్ల మంది ఉన్న బీసీలకు అది ఏ మూలకు సరిపోతుందని దీంతో బీసీల కులవృత్తులు మూలన పడ్డాయి అన్నారు. బీసీ లేనిది ఏ కార్యక్రమం జరగదు. కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, చేనేత, గీత తదితర చేనేతలు లేనిదే ఏ కార్యక్రమమూ దేశంలో జరగదని అలాంటి బీసీ బిడ్డలని నేడు రాజకీయ నాయకులు మోసం చేస్తున్నారన్నారు. ఏ రాజకీయ పార్టీ నాయకులైన అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఇచ్చిన మాటను మర్చిపోవడం మానవాహితుగా పెట్టుకున్నారనరు. అన్ని కులాలను కులగరణ చేసి బిసి కులాలలో కులగరణ చేయమంటే ప్రభుత్వాలకు చేతకావడం లేదన్నారు. ప్రస్తుతం తెలంగాణలో పది నెలలుగా పోరాడి కులగల చేసుకుంటే దానికి కేంద్ర ప్రభుత్వం అడ్డు కట్ట వేసే ప్రయత్నం చేస్తుందన్నారు. హైదరాబాద్లో మీ మొదటి వారంలో 1000 మందితో జాతీయ ప్లేయర్ ఏర్పాటు చేస్తాం..బీసీల హక్కుల సాధన కోసం మీ మొదటి వారంలో హైదరాబాద్లో 1000 మందితో జాతీయ క్లీనరీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఆ తర్వాత ఢిల్లీలో ధర్మ యుద్ధ బేరికి సంసిద్ధులమై బిసి హక్కుల కోసం పోరాటం చేయడం జరుగుతుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనం గంగాధర్,రాష్ట్ర కార్యదర్శి నాగరాజ్ గౌడ్,ఉపాధ్యక్షులు మోహణాచారి,హాజీజ్,మధు,భాస్కర్ గౌడ్,అంబెడ్కర్ సంఘం అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న,శ్రీనివాస్ గౌడ్,దాసరి గంగాధర్,హైమద్, రవి,విజయలక్ష్మీ,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేను లేడీ రౌడీని: ఎమ్మెల్సీ కవిత

– దోస్త్ మేరా దోస్త్ బిఆర్ఎస్ ఎంఐఎం ఒక్కటే
– పింక్ డైరీలో అందరి పేర్లు నమోదు
– మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగతి చూస్తాం





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 15** బాన్సువాడలో గులాబీ జెండా ఎగురవేస్తామని, బీఆర్ఎస్ పార్టీని మోసం చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బాన్సువాడ పట్టణంలో మంగళవారం ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ మహాసభ సందర్భంగా బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రజతోత్సవ మహాసభకు ఇంటికొకరు చొప్పున తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మాట తప్పే ప్రభుత్వమని, ఇక్కడి నాయకులు డబ్బు కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వలస వెళ్లారని ధ్వజమెత్తారు. బాన్సువాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, కార్యకర్తల జోలికి ఎవరొచ్చినా ఊరుకోనని హెచ్చరించారు. నేను కొంచెం రౌడీనే తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తి లేదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు అరాచకం చేయలేదని, ప్రజలకు మంచి, అభివృద్ధి చేశామన్నారు. కొందరు పార్టీ మారినంత మాత్రాన మా కార్యకర్తలకు భయపట్టిస్తే భయపడేది లేదని హెచ్చరించారు. 15 నెలలోనే ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని అన్నారు.

**త్వరలోనే బాన్సువాడలో ఉప ఎన్నిక**

**మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, ఆశన్నగారి జీవన్ రెడ్డి**

త్వరలోనే బాన్సువాడకు ఉప ఎన్నిక రావడం ఖాయమన్నారు. పోచారం ఘోరంగా ఓడడం, డిపాజిట్లు కూడా గల్లంతు కావడం, ఊసరవెల్లి రాజకీయాలలో ఆరితేరిన పోచారాన్ని బాన్సువాడ ప్రజలు ఓడకొట్టడం ఖాయమన్నారు. కెసిఆర్ పాలన స్వర్ణ యుగం అయితే.. రేవంత్ రెడ్డి పాలన దరిద్ర పాలన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్, సాయిబాబా, మోచి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం





**రామారెడ్డి ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఆయా కేంద్రాలలో సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ పౌష్టికాహారం పిల్లలకు బలాన్ని చేకూరుస్తుందని, ప్రతిరోజు పిల్లలకు పాలు గుడ్లు తినిపించడం వల్ల పౌష్టికాహార లోపం లేకుండా ఎదుగుదల బాగుంటుందని, పిల్లలలో పరిపక్వత బాగుండాలని, శుభ్రత పై అవగాహన కల్పిస్తూ, పిల్లల యొక్క గ్రోత్ మానిటరింగ్ చెక్ చేశారు. (హైట్ వెయిట్) గర్భిణీ స్త్రీలు పాలు గుడ్లను సరైన సమయంలో తీసుకుంటూ, వైద్య సూచనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ బాలింతలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రసాధన, గర్భిణీ బాలింతలకు ఎండాకాలంలో ఆరోగ్యం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను, తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో టీచర్ లు కమల, శోభా, సుజాత, సుధారాణి, సూపర్వైజర్ జ్యోతి, ఆయా సెంటర్ల హెల్పర్లు, చిన్నపిల్లలు, చిన్నపిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో భూ భారతి పై విస్తృత ప్రచారం చేసి ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 15.** మంగళవారం సాయంత్రం భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు, రేషన్ కార్డుల వెరిఫికేషన్, భూగర్భ జలాల పెంపు అంశాలపై ఎంపీడీఓ, తహసీల్దార్లు, ఎంపీఓ లు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి పై ఈ నెల 17 నుండి 30 వరకు అవగాహన సదస్సులు జిల్లాలోని లింగం పేట్ మండలం మినహా మిగతా మండలాల్లో నిర్వహించాలని అన్నారు. ప్రతీ మండలంలోని రైతువేదిక, ఇతర ప్రాంతాలలో అవగాహన సదస్సులు నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని, కనీసం సదస్సులకు 200 మంది తక్కున కాకుండా ప్రజలను, రైతులను తరలించాలని, ముఖ్యంగా ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ప్రతీ మండలానికి ఈ ఏర్పాట్లకు 10 వేల రూపాయలు నిధులు కేటాయించడం జరుగుతుందని, టెంట్లు, మైక్, త్రాగునీరు, ఫ్లెక్సీ, కరపత్రాలు, ఇతర ఏర్పాట్లకు వినియోగించాలని తెలిపారు. పైలెట్ ప్రాజెక్ట కింద ప్రభుత్వ ఆదేశాల మేరకు లింగం పేట్ మండలంలో నిర్ణీత సమస్యలకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. రోజుకు రెండు మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ధరణి వలన కలిగిన ఇబ్బందుల తో కోర్టుకు వెళ్ళడం జరిగిందని, ఈ భూ భారతి వలన నిర్ణీత గడువులోగా ఉన్నతాధి కారులకు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూ భారతి చట్టం పై తహశీల్దార్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుతం ధరణీ పోర్టల్ లో ఉన్న దరఖాస్తులను డిస్పోసల్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం కింద రేపటి లోగా జాబితాలను ఇందిరమ్మ కమిటీలకు ఇవ్వడం జరుగుతుందని, 18 నుండి 21 లోగా లబ్ధిదారుల జాబితాలను తిరిగి ఇందిరమ్మ కమిటీలు ఇవ్వడం జరుగుతుందని, 22 నుండి 30 వరకు గెజిటెడ్ అధికారులు అనగా ఎంపీడీఓ, ఎంపీఓ, మండల వ్యవసాయ అధికారులు వెరిఫై చేయాలని తెలిపారు. మే 2 న ఆయా జాబితాలను గ్రామసభలో పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఒక కుటుంబానికి ఒక ఇల్లు మాత్రమే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ వేసవి కాలంలో మంచినీటి సరఫరా కోసం ప్రభుత్వం ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అట్టి నిధులు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మోటార్ మరమ్మత్తు, పైప్ లైన్ మరమ్మత్తు, ఫ్లేషింగ్, నీటి సరఫరా, తదితర పనులకు వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే మండలాల్లో ఉన్న ఎంపిడిపి నిధులను కూడా నీటి సరఫరాలకు వినియోగించు కోవాలని తెలిపారు. జిల్లాలో భూ గర్భ జలాలు అంతరించిపోతున్న దృష్ట్యా ఉపాధి హామీ పనుల క్రింద సోక్ పిట్, ఫామ్ పాండ్స్, కాంటూరు కందకాలు వంటివి నిర్మించాలని, ప్రతీ మండలంలో ఇలాంటివి ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పర్యవేక్షణకు నియోజక వర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, బాన్సువాడ నియోజక వర్గానికి సబ్ కలెక్టర్ కిరణ్మయి,జుక్కల్ నియోజక వర్గానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, కామారెడ్డి నియోజక వర్గానికి ఆర్డీఓ వీణ, ఎల్లారెడ్డి నియోజక వర్గానికి ఆర్డీఓ ప్రభాకర్ లను నియమించడం జరిగిందని, ప్రతీ రోజు సాయంత్రం సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సమస్యల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, జిల్లా అధికారులు, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, ఎంపీఓ లు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు పై కీలక వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్



**కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 15** బిజెపి ప్రభుత్వం దేశంలో వక్ఫ్ బోర్డు భూములను తెరపైకి తెచ్చి ముస్లిం సోదరులను ఇబ్బందులకు గురించే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్సీ అమిర్ అలీ ఖాన్, బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సి ఎస్ ఐ చర్చి మైదానం లిమ్రా ఫంక్షన్ హాల్ వరకు ముస్లిం సోదరులు బైక్పై ర్యాలీగా బయలుదేరి ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. అనంతరం వక్ఫ్ బోర్డ్ పై ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముస్లింలను బిజెపి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం చేస్తుందని వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకుని ముస్లింలను రోడ్డున పడేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. బిజెపికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి వైపు వెళ్లాలి గాని కుల మతాల భూములను స్వాధీనం చేసుకుంటూ చిచ్చులు అన్నారు. వక్ఫ్ బోర్డ్ భూముల విషయంలో హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశామని కోర్టు తీర్పు పై ఆధారపడి ఉంటామని ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ అన్నారు. ఈకార్యక్రమానికి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దేశ్వర పటేల్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు తెలంగాణ బిడ్డ అండగా నిలవాలి

## బీసీ ఆజాది జేఏసీ చైర్మన్ బోయ రాములు, సామాజిక తెలంగాణ ఉద్యమ నాయకులు మోహన్ రెడ్డి

సిద్దిపేట ప్రజాజ్యోతి
దేశవ్యాప్తంగా కులగనన చేయాలని, తెలంగాణ లో బీసీ లను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ముద్దుబిడ్డ బత్తుల సిద్దేశ్వర పటేల్ ఢిల్లీలో చేస్తున్న ఆమరణ దీక్షకు... ప్రతి తెలంగాణ బిడ్డ అండగా నిలవాలని బీసీ ఆజాది జేఏసీ చైర్మన్ బోయ రాములు, సామాజిక తెలంగాణ ఉద్యమ నాయకులు మోహన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకుడు రమేష్ అన్నారు. బీసీల సమస్యల సాధన కోసం సిద్దేశ్వర పటేల్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష ను భగ్నం చేయడానికి పోలీసులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. బీసీ, మైనారిటీ, దళిత,



బహుజనులకు కోసం ఆయన చేస్తున్న పోరాటానికి మద్దతుగా సిద్దిపేటలో సంఘీభావ సమావేశం నిర్వహించ తలపెట్టామని తెలిపారు. ఈ మేరకు కార్యక్రమం కరపత్రికను సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి బీసీ ఆజాతి జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే జాతీయ జనగణనలో కులగణనను చేర్చాలని డిమాండ్ చేశారు. తద్వారా బీసీ సమాజం దేశంలో సరైన భాగస్వామ్యాన్ని పొందుతుందన్నారు. కాగా బత్తుల సిద్దేశ్వర పటేల్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా బిసి ఆజాది జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమావేశం తేదీ, స్థల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఈ సంఘీభావ సభలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దబ్బెట శ్రీనివాస్, బిసి ఆజాది జేఏసీ నాయకులు సత్యనారాయణ, వేణు, చంద్రం పలువురు పాల్గొన్నారు.

# మైనారిటీ సెల్ మండల ప్రధానకార్యదర్శి గా మహమ్మద్ సలీమ్ ఎన్నిక

చిన్నకోడూర్, ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి):
మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సలీమ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మజార్ మాలిక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ సమక్షంలో నియామక పత్రాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా ఎండి . సలీమ్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ. మండల పార్టీ అధ్యక్షులు మీసం. మహేందర్ కు ధన్యవాదములు తెలియజేస్తున్న మన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ యూత్ కాంగ్రెస్ మాజి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు నముండ్ల .వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నర్మెటలో వడ్ల కోనుగోలు కేంద్రం లేదా !

నంగునూరు( ప్రజా జ్యోతి ):
నంగునూరు మండలంలో పలు గ్రామాలలో ఐకెపి, పాలమాకుల కోపరేట్ వడ్ల కోనుగోలు ప్రారంభించారు. నర్మెట్ట లో మాత్రం మరిచారు అధికారు లు. మొన్న అకాల రాళ్ల వర్షానికి





బెంబేలు పెట్టుకుని రైతులు బిక్కిబిక్కి మని ఏడుస్తూ మిగిలిన పంటను కోసి రైతు కొనుగోలు కేంద్రాలలో కి వస్తే ఇక్కడ అధికారులు, ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం చేస్తుందని తమ బాధను వ్యక్తం చేశారు. తక్షణమే కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి వడ్లను కొని రైతులకు మేలు చేయాలని నర్మేట గ్రామరైతులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

# అంబేద్కర్ సమతా యూత్ అధ్యక్షుడిగా జంగపల్లి నరేష్

## ప్రధాన కార్యదర్శి గా పోతరాజు స్వామి

తొగుట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):



అంబేద్కర్ సమతా యూత్ నూతన కార్యవర్గాన్ని యూత్ సభ్యులు ఎన్నుకున్నారు. అంబేద్కర్ సమతా యూత్ అధ్యక్షుడిగా జంగపల్లి నరేష్, ఉపాధ్యక్షుడిగా పోతరాజు నరేష్, ప్రధాన కార్యదర్శి గా పోతరాజు స్వామి, సహాయ కార్యదర్శి గా ఈదుగల్ల మల్లేశం, కోశాధికారిగా ఈదుగల్ల కనకయ్య ను, సలహాదారులు గా వడ్డే కిష్టయ్య, టంకరి స్వామి, వడ్డే మల్లేశం, వడ్డే నర్సింలు ను ఎన్నుకున్నారు. కల్లెపు నరేష్, కల్లేపు రాజు, కల్లేపు శేఖర్ ,డాక్టర్ కుమార్ ,వడ్డే కర్ణాకర్ లు నూతన సభ్యులుగా చేరారు. వారు అంబేద్కర్ ఆశయ సాధనకు, అంబేద్కర్ భావజాల వ్యాప్తి కి కృషి చేస్తామని అన్నారు. సభ్యులందరూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



# మహిళలు మెన్ స్ట్రువల్ కప్, క్లాత్ ప్యాడ్‌లను వినియోగించాలి: డీపీవో దేవకీదేవి

కోహెడ, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):
కోహెడ మండలంలోని తీగలకుంటపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళలు, యువతుల కోసం మెన్ స్ట్రువల్ కప్, క్లాత్ ప్యాడ్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళ మరియు శిశు సంక్షేమశాఖ అధికారి (డీపీవో) దేవకీదేవి హాజరై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ, రుతు స్రావం అనేది ఒక సహజ ప్రక్రియ. ఇది అనారోగ్యం కాదు. దీనిపై బహిరంగ చర్చ జరగడం మహిళల అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది అని తెలిపారు. శానిటరీ ప్యాడ్స్ వాడకంతో పర్యావరణానికి హానికరం కలుగుతోందని, వీటి వ్యర్థాలు భూమిలో కలిసిపోవడానికి సంవత్సరాలు పడుతాయని పేర్కొన్నారు. మెన్ స్ట్రువల్ కప్‌లు, క్లాత్ ప్యాడ్‌లు ఆరోగ్యపరంగా మేలు చేయడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడతాయని చెప్పారు. క్లాత్ ప్యాడ్‌లు తిరిగి ఉతుక్కుని వాడుకునే అవకాశం ఉండటం వల్ల డబ్బు కూడా ఆదా అవుతుంది. ఇదే మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరోగ్యకరమైన మార్గం అని ఆమె అన్నారు. ప్లాస్టిక్ కెమికల్స్ కలిగిన శానిటరీ ప్యాడ్‌ల వాడకాన్ని తగ్గించి, మెడికల్ గ్రేడ్ సిలికాన్ తో తయారైన మెన్ స్ట్రువల్ కప్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. అనంతరం మహిళలకు ఉచితంగా మెన్ స్ట్రువల్ కప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ కోఆర్డినేటర్ అమీనా, ప్రత్యేక అధికారి కవిత, హెల్త్ సూపర్వైజర్ సుభద్ర, ఎంపీఓ శోభ, పంచాయతీ కార్యదర్శి నిహారిక, అంగన్వాడీ టీచర్లు, వివోఏలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పలు గ్రామాల మహిళ కార్యదర్శులు పాల్గొన్నారు.





# మహిళ సంఘాల డబ్బులపై విచారణ చేపట్టాలి

## సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

సిద్ధిపేట( ప్రజా జ్యోతి)
మహిళ సంఘాల రుణాలకు చెందిన డబ్బులపై అధికారులు విచారణ చేపట్టాలనీ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. సిద్ధిపేటలోని మునిసిపల్ కార్యాలయంలో మహిళా సంఘాలకు అందజేసిన రుణాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమీషనర్ ఆశ్రిత్ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ మహిళా సంఘం నుండి సభ్యులను తొలగించి ఫోర్జరీ కి పాల్పడిన మెప్మా సిబ్బంది సాయి కృష్ణ రమ్యాలపై అధికారులు వెంటనే విచారణ చేపట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్లాది బ్యాంకు రుణాలను పావుల వడ్డీకి అందిస్తున్నారు అని అన్నారు. కానీ కొందరు బిఆర్ఎస్ నాయకుల మాటలు విని డబ్బులు కాల్ చేసి కోట్లాది రూపాయలు దండుకుంటున్నారు అని ఆరోపించారు. మహిళా సంఘాల రుణాలను కాజేసేందుకు ప్రయత్నించిన సాయి కృష్ణ రమ్యాల వెనుక అసలు దొంగలను బయట పెట్టాలి అని అన్నారు. దీనిపై పోలీసులు సుమోటో కింద కేసు నమోదు చేసి ప్రభుత్వాన్ని బ్యాంకులను మోసం చేయాలని చూసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని అన్నారు. కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయని అన్నారు. సాయి కృష్ణ రమ్యాలు ఒక మహిళా సంఘం సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేశారా లేక ఇంతకుముందు కూడా అలాగే చేశారా అని మున్సిపల్ కమీషనర్ విచారణ చేపట్టాలి అని కోరారు. మహిళా సంఘాల రుణాల దోపిడి లో వెనుక దొంగలు ఎవరు ఉన్నారో



వారందరి వివరాలను తెలపాలని అన్నారు. ఈ విషయాన్ని మంత్రులు కొండ సురేఖ పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదారి మదు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాయసుద్దిన్. నాజ్జు. విజయ్ పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం..

తొగుట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యలక్ష్మి పథకంలో గర్భిణీ, బాలింతలకు ఒక పూట సంపూర్ణ భోజనం పథకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణీ మొదటి రోజు నుంచి బేబీ రెండు సంవత్సరాలు నిండే వరకు గల వేయి రోజుల ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత





చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ అ%శీ%తుల్ కోరారు. మంగళవారం తొగుట మండలం వెంకట్రావుపేట లో సెక్టార్ పరిధిలో పోషణ పక్షం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ అ%శీ%తుల్ మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహిస్తోన్న పోషణ పక్షంలో భాగంగా దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్వాడీ, గ్రామ, మండల, పట్టణ స్థాయిలో పోషణ పక్షం కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకంలో గర్భిణీ, బాలింతలకు ఒక పూట సంపూర్ణ భోజనం పథకం సద్వినియోగం జీవితంలో చిరుధాన్యాల అవస రాన్ని వివరించడంతోపాటు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. బాలికల్లో రక్తహీనత లోపాన్ని నివారించడానికి ఆకుకూరలు, ఐరన్ చాలా ఉపయోగపడతాయని తెలి పారు. సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. . ఈ కార్యక్రమంలో , వైద్యులు సుభాషిని పంచాయతీ కార్యదర్శి రవీందర్ , అంగన్‌వాడీ టీచర్లు , జ్యోతి వీణ స్వప్న ఆశ వర్కర్లు, వినోద భాగ్యలక్ష్మి యాదమ్మ గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడొద్దు

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 15:
విద్యార్థినిల జీవితాలతో చెలగాటం ఆడద్దని ,హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మెదక్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మండిపడ్డారు మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని సమీకృత బాలికల వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. హాస్టల్ విద్యార్థులు అల్పాహారం తిని అస్వస్థకు గురైన విషయాన్ని తెలుసుకొని వసతి గృహన్నీ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్ సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్ నర్సమ్మ తో మాట్లాడి పరిస్థితులపై ఆరా తీశారు ,హాస్టల్లోని అన్ని రూములు తిరిగి పరిస్థితిని ఆరా తీశారు. హాస్టల్లో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సిబ్బందిపై మండిపడ్డారు . వంటశాల బాత్రూంలో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంతో తాండవిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేస్ చార్జీలు పెంచి ఇస్తున్నామని ప్రగల్బాలు పలికినప్పటికీ క్షేత్రస్థాయిలో అది ఎక్కడ అమలు కావట్లేదని ఆరోపించారు, రాష్ట్రంలో వసతి గృహాలను పట్టించుకున్న పాపాన ఏ ప్రభుత్వం పోతలేదని అన్నారు. హాస్టల్లో ఏ ఒక్క వస్తువు లేకపోవడం విడ్డూరమన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేసే విధంగా చూడాలన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కఠినమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన కలెక్టర్ కోరారు . కేంద్ర ప్రభుత్వం నిధులతో సన్నబియ్యం పంపిణీ చేసే కాంగ్రెస్ ప్రభుత్వం సొమ్మొకడిది సోకోక్కడిది అన్న చందంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీసి వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వెల్మ కన్నా మాజీ సర్పంచ్ కాజీపేట రాజేందర్ మండల అధ్యక్షుడు రాకేష్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ మహిపాల్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మైనారిటీ మోర్చా అధ్యక్షులు మోమిన్, మండలం కార్యదర్శి కృష్ణ, నాయకులు అశోక్ గౌడ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.







# వీరభద్రేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, ఏప్రిల్ 15( ప్రజా జ్యోతి న్యూస్):
న్యాల్కల్ మండలం మరియంపూర్ గ్రామం లోని శ్రీ వీరభద్రేశ్వర స్వామి



వారి జాతర ఉత్సవాల్లో శాసనసభ్యులు కొన్నింటి మానిక్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శిస్తున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ,సభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావ్ నీ, నాయకులను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, మాజి మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, యువ నాయకులు మిథున్ రాజ్, మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కుమార్, శ్రీకాంత్ రెడ్డి రాజు పటేల్, లోకేష్ పటేల్, మల్ రెడ్డి, అశోక్ పాటిల్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో మూడు (3) బోర్లు వేయించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సిద్దం ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్, ఏప్రిల్ 15( ప్రజా జ్యోతి న్యూస్)
జహీరాబాద్ పట్టణంలో పలు కాలనీలో నీటి సమస్య ఉందని స్థానిక ప్రజలు తన దృష్టికి తేవడంతో నేను ఉన్నాను మీ సమస్య పరిష్కారం చేస్తానని ఇచ్చిన మాటకీ కట్టుబడి ఉండి స్వయం కృషితో జహీరాబాద్ పట్టణంలోని



రాంనగర్ లో రెండు బోర్లు, గాంధీనగర్ లో ఒకటి బోర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా॥సిద్దం. జ్వల్ రెడ్డి వేయించారు. ముందుగా డా॥సిద్దం. జ్వల్ రెడ్డి బోరు వేయ్యడానికీ పూజా నిర్వహించి కొబ్బరికాయ కోట్టి బోరు తవ్వకాన్ని ప్రారంభించారు. దీంతో వివిధ కాలనీలకు సంబంధించిన ప్రజలు హర్షవ్యక్తం చేస్తూ డా॥సిద్దం. జ్వల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నీటి సరఫరాలో ఆటంకాలు పరేషాన్ అవుతున్న జహీరాబాద్ ప్రజలు

## జీతం చెల్లించాలంటున్న మిషన్ భగీరథ కార్మికులు

## ఎ   మస   ్యను పరిష్కరించాలని అప్పం శ్రావణ్ డిమాండ్


జహీరాబాద , ఏప్రిల్ 15( ప్రజా జ్యోతి న్యూస్)




నియోజకవర్గ పరిధిలోని సుమారు 119 గ్రామాల ప్రజలు త్రాగునీటి సరఫరా జరగక ఇబ్బందులు పడుతున్నారు. జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కూడా నీరు సరఫరా కాకపోవడంతో త్రాగునీటి కోసం మున్సిపల్ వాసులు దిక్కులు చూస్తున్నారు. నేడో రేపో సమస్య పరిష్కారం అవుతుందని ఎదురు చూడడం తప్ప వేరే దారి కనిపించడం లేదని అంటున్నారు. అయితే నీటి సరఫరా నిలవడానికి ప్రధాన కారణంగా మిషన్ భగీరథ కార్మికుల జీతాలు చెల్లించకపోవడమే అని సమాచారం. ప్రభుత్వం వారికి గత 14 నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో విధులను బహిష్కరించినట్లు పలువురు చెబుతున్నారు. కార్మికుల సమ్మెతో నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీటి కోసం ప్రజలు అల్లాడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే దీనిపై అధికార యంత్రాంగం మిషన్ భగీరథ కార్మికులతో చర్చలు జరుపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకవేళ చర్చలు విఫలమైతే పరిస్థితి ఏమిటనే ఆందోళనలు నియోజకవర్గవాసుల్లో నెలకొంది. ఈ విషయమై బిజెపి జహీరాబాద్ పట్టణ ఉపాధ్యక్షుడు అప్పం శ్రావణ్ కుమార్ మంగళవారం స్పందించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు కనీస మౌలిక వసతులను సక్రమంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అందుకు అధికార యంత్రాంగం కూడా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మిషన్ భగీరథ కార్మికుల సమ్మెను విరమింపజేసి త్రాగునీటి సరఫరా పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అప్పం శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేసవి కాలం కాబట్టి పిల్లలు, సీనియర్ సిటిజన్లు అవస్థలు పడుతుంటారని, ప్రతిఒక్కరూ మినరల్ వాటర్ కొనుక్కొని తాగలేరని అధికారులకు విన్నవించారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చాలని కోరారు.

# ఎ    ఎనంగా రేణుకా మాతా అభిషేకం

కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 15:
అమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని తిమ్మన్నగారి



స్వర్గీయ శ్రీనివాస్ పుష్పల కుమారుడు సాకేత్ అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 4 వ వార్షికోత్సవము ఆనంతరం 69 వ మంగళవారం నాడు తిమ్మన్నగారి స్వర్గీయ తిమ్మన్నగారి శ్రీనివాస్ పుష్ప దంపతుల కుమారుడు సాకేత్ ల చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణశర్మ,సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, రాజగౌడ్, శివకుమార్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్ ,సుధాకర్ గౌడ్, దీక్షిత్ గౌడ్ సత్యనారాయణగౌడ్, ఛత్రపతి శివాజి యూత్, సంఘం మిత్ర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బీకేఎం బైబిల్ కాలేజీను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీలోని బీకేఎం చర్చ్ వారి బీకేఎం బైబిల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శేరి లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథు లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... బైబిల్ కాలేజీ ముఖ్య ఉద్దేశం శిక్షణ ఇవ్వ డానికి మరియు సన్నద్ధం చేయడా నికి క్రీస్తు లాంటి నాయకులు అవసరమని అన్నారు.ఏసుక్రీస్తు బోధనలు ప్రతిఒక్కరూ అనుసరించి నీతివంతమైన జీవితాన్ని కొనసాగిం చాలని, అదేవిధంగా ఆయన సూచించిన క్రీస్తుబోధనలు అనుస రిస్తూ ఉండాలని అన్నారు. ఏసు క్రీస్తు చల్లని దయ అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీకేఎం చర్చ్ పాపిరెడ్డి నగర్ పాస్టర్ డానియల్, పాస్టర్ అమ్మ, ఇమ్మానుయేల్, ఏసుపాదం, శ్యామ్ బాబు, తదితర పాస్టర్లు, కాబోయే పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డా. బి.ఆర్ అంబేడ్కర్‌కి ఇవే మా ఘన నివాళులు



ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా. బి.ఆర్ అంబేడ్కర్ గారి 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు. ట్యాంక్ బండ్ ..ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్. తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు బండి రమేష్. రూబీ స్టీవెన్సన్..

## కరన్ కోట్ ఎస్‌బిఐ బ్యాంకులో అగ్ని ప్రమాదం

- రూ 60 లక్షల విలువ చేసే ఫర్నిచర్, కంప్యూటర్స్ విలువైన సామాగ్రి దగ్ధం
- డబ్బులు, బంగారం సేఫ్!
- మంటలు ఆర్పేందుకు అగ్ని మాపాక సిబ్బంది ఆలస్యం
- స్థానికుల ఆరోపణలు
- షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగిందని కరన్ కోట్ పోలీసులకు ఫిర్యాదు




**తాండూరు ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరన్ కోట్ గ్రామంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) బ్యాంకులో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం సంబవించింది. ఉదయం బ్యాంకు వద్దకు చేరుకున్న సెక్యూరిటీ జరిగిన ఘటన విషయం బ్యాంకు అధికారులకు తెలపడంతో అప్రమత్తమైన బ్యాంకు అధికారులు ఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. తాండూరు కు చెందిన అగ్నిమాపకశక అధికారులు అందుబాటులో లేకపోవడంతో 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోడంగల్ నుండి అగ్నిమాపక శాఖ వాహనం వచ్చి మంటలు ఆర్పే లోపు జరగాల్సిందంతా జరిగిపోయింది. విషయం తెలుసుకున్న కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి,స్థానిక ప్రజా ప్రతినిధులు అక్కడికి చేరుకొని బ్యాంకులో అగ్ని ప్రమాద ఘటనపై ఆరా తీశారు. అనంతరం బ్యాంకు అధికారులు మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో బ్యాంకులోని ఫర్నిచర్స్, ఏసీలు, కంప్యూటర్స్, ఇతరరాత్రా సామాగ్రి అంతా కాలి బూడిదైపోయిందని చెప్పారు. దీంతో రూ 60లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అక్కడి బ్యాంకు అధికారులు, కోడంగల్ అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేశారు. అగ్నిప్రమాదం సంభవించడంతో స్థానికులు ఆందోళనకు గురై బ్యాంకు వద్దకు చేరుకుని ఆరా తీశారు. తాకట్టు పెట్టిన బంగారం ఏమైందోనని దానిపై ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన బ్యాంక్ అధికారులు బంగారం,డబ్బులు ఏవిధంగాను నష్టపోలేదని బ్యాంకులో భద్రతపరమైన లాకర్లు ఉండడంతోనే ఎలాంటి నష్టం జరగలేదని క్లారిటీ ఇచ్చారు. దీంతో ఖాతాదారులు ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం జరిగిన అగ్ని ప్రమాదం పై స్థానిక బ్యాంకు మేనేజర్ టి భువన్ మోహన్ కరన్ కోట్ ఎస్ బి ఐ బ్యాంకులో ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంతో సుమారు రూ 60 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని కరన్ కోట్ పోలీసులకు సైతం షార్ట్ సర్క్యూట్ తోనే అగ్ని ప్రమాదం జరిగిందని రాతపూర్వకమైన ఫిర్యాదు చేసినట్లు ఎస్సై విఠల్ రెడ్డి చెప్పారు.

## ఇండస్ట్రియల్ పార్క్ భూముల రైతులకు చెక్కుల పంపిణీ

- ఇప్పటికే 50 శాతం మేరకు చెక్కులు అందజేశాం
- తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్





**తాండూర్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా హకీంపేట్ గ్రామానికి చెందిన రైతులకు సంబంధించిన భూములు మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కులో భాగంగా రైతుల పట్టా భూములను అప్పగించేందుకు ఒప్పందం ఉన్న మేరకు అట్టి భూములకు సంబంధించిన డబ్బులను పట్టాదారులకు చెక్కుల రూపంలోఅందించడం జరిగిందని చెప్పారు. మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌లో 33 మంది రైతులు 56 ఎకరాల .04 గుంటల భూమిని వారి ఇష్టపూర్వకంగా అప్పగించడం జరిగిందన్నారు. అట్టి రైతుల లో50 శాతం మేరకు ప్రభు త్వం ద్వారా మంజూరైన చెక్కులను అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టాదారులు పాల్గొన్నారు.

# ఎవరి మొబైల్ వారికే సొంతం

- చోరీ చేస్తే సిఈఐఆర్ టెక్నాలజీతో పట్టుకుంటాం
- హెచ్చరించిన తాండూర్ డీఎస్పీ





**తాండూర్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :** పోలీస్ శాఖలో కొత్త టెక్నాలజీ రావడంతో విలువైన మొబైల్స్ చోరీకి గురైన సందర్భాలలో సిఈఐఆర్ టెక్నాలజీని ఉపయోగించి ట్రేస్ చేసి పట్టుకుంటామని తాండూర్ డి.ఎస్.పి బాల కృష్ణారెడ్డి చెప్పారు. తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మొబైల్స్ ను పోగొట్టుకున్న వాడకం దారులకు తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణా రెడ్డి, పట్టణ సిఐ సంతోష్ కుమార్ సమక్షంలో పోగొట్టుకున్న మొబైల్స్‌ను వాడకం దారులకు డి.ఎస్.పి కార్యాలయంలో మంగళ వారం రోజు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మొబైల్స్‌ను ట్రేస్ చేయడం కోసం పోలీస్ శాఖలో కొత్త టెక్నాలజీ ప్రవేశపెట్టడంతో అనుకోని పరిస్థితిలో చోరీకి గురైన విలువైన మొబైల్స్ ను స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. అత్యంత ఖరీదైన మొబైల్స్ ఉండటం అందులో విలువైన సమాచారం ఉన్నందున అట్టి వ్యక్తులు ఎంతో ఇబ్బంది పడ్డ సమయాలు కూడ అనేకం ఉన్నాయన్నారు. ఈ కొత్త టెక్నాలజీ రావడంతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించడం సులువుగా అయిందని చెప్పారు. రద్దీ ప్రాంతాలలో సెల్ ఫోన్స్ దొంగిలించి విక్రయించే ప్రయత్నం చేస్తే కటకటాల్ళకి వెళ్ళక తప్పదని హెచ్చరించారు. గత సంవత్సరంలో 238 సెల్ ఫోన్లు చోరీకి గురయ్యాయని చెప్పారు. అందులో సిఈ ఐఆర్ టెక్నాలజీతో ట్రేస్ చేసి 113 సెల్ ఫోన్లను రికవరీ చేసి వాడకం దారులకు అందజేశామన్నారు. ఈయడాదిలో 40 సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వాడకం దారులకు 24 సెల్ ఫోన్లు రికవరీ చేయగలిగేమన్నారు. మిగతావి రికవరీ చేయడం కోసం అబ్జర్వేషన్లలో పెట్టామని చెప్పారు.పలువురు సెల్‌ఫోన్ వాడకం దారులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు, సెల్‌ఫోన్ వాడకం దారులు ఉన్నారు.

## ప్రజా జ్యోతి ఎఫెక్ట్

### అంధకారంలో శుభోదయ కాలనీ గార్డెన్ పార్క్ వార్తకు స్పందన

**సమస్య పరిష్కారానికి కృషి చేసిన జిహెచ్ఎంసి అధికారులు,ప్రజా జ్యోతి దినపత్రికకు కాలనీ వాసుల కృతజ్ఞతలు**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** ప్రజా జ్యోతి తెలుగు దినపత్రికలో మంగళవారం "అంధకారంలో శుభోదయ కాలనీ గార్డెన్ పార్క్" అనే శీర్షిక న ప్రచురితమైన వార్త కథనానికి జిహెచ్ఎంసి అధికారులు స్పందించారు.శుభోదయ కాలనీ గార్డెన్ పార్కులో గత ఐదు ఆరు నెలలుగా ఐమాస్ట్ లైటు పనిచేయకపోవడంతో పార్కులో మొత్తం అంధకారం నెలకొంది.ఈ విషయాన్ని కాలనీవాసులు ప్రజా జ్యోతి రిపోర్టర్ దార్ల. శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లడంతో మంగళవారం ప్రజా జ్యోతి దినపత్రికలో వార్తా కథనం ప్రచురితమైంది. దీనిపై జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్, జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, డి.ఈ.ఈ.పున్న నాయక్ స్పందించి వారి ఆదేశాలతో శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ 2లో గల గార్డెన్ పార్కులో హైమాస్ట్ లైట్లకు సిబ్బంది మరమ్మత్తులు చేపట్టారు. దీంతో శుభోదయ కాలనీవాసులు జిహెచ్ఎంసి అధికారులకు, వార్తా కథనాన్ని ప్రచురించిన ప్రజా జ్యోతి దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు.గార్డెన్ పార్క్ లో తిరిగి వెలుగులు నిండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళ సాధకారితే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజ జ్యోతి) :** మహిళా సాధికారతే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారు అని సిరి లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజి కాలనీలోని ఇందిరా గాంధీ మహిళా భవన్‌లో జరిగిన జనశక్తి సంస్థాన్ స్కిల్ ఇండియా మహిళా నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ లో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మహిళలకు మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి సావిత్రీ, భారతి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరి, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు ఉరిటీ వెంకట్ రావు, నర్సింగ్ ఠాకూర్, ప్రవీణ్, సునీల్ విశ్వనాథ్‌తో కలిసి సర్టిఫికేట్లు అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని,ఇందిరా మహిళా శక్తి పథకం వంటి కార్యక్రమాలను ప్రారంభించిందని వడ్డీ లేని రుణాలు, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి మహిళాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని,ప్రమాద బీమాను అందిస్తోందని గుర్తుచేశారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రాజెక్టులకు క్రెడిట్ అందించడం, నిర్దిష్ట శిక్షణ, కౌన్సెలింగ్ నిర్వహించడం, సంబంధిత ప్రాజెక్టులపై సమాచారాన్ని సేకరించడం ద్వారా మహిళలను సాధికారపరచడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని జగదీశ్వర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వాన్ని కూలుస్తామన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి




- కూలదొయడానికి ఆర్థిక వనరులు ఇస్తామన్న వారిపై సైతం చర్యలు తీసుకోవాలి
- రాజ్యాంగాన్ని అవమానించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి అనర్హుడు
- కేసు నమోదు చేయాలని కోరుతూ కూకట్ పల్లి ఏసిపికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కూకట్ పల్లి ఏసిపికి ఫిర్యాదు చేసిన వారిలో ఏ బ్లాక్ అధ్యక్షుడు ఈ నాగిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, ప్రజల చేత రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసే కుట్రకు పాల్పడినందుకు దుబ్బాక ఎమ్మెల్యే కోత ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, తెలంగాణలో ప్రజలచే రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసేలా కుట్రపూరితమైన ప్రకటనలు చేసిన దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అభ్యర్థించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం జరిగిన నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద పలువురు వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ డీలర్లు తనను సంప్రదించి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారు" అని చెప్పారు. ఈ చర్య ద్వారా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి, తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్దేశం ఉన్నదని పేర్కొన్నారు. తాము భావిస్తున్న దాని ప్రకారం ఈ ప్రకటనలు ఒక సీనియర్ ప్రజా ప్రతినిధి చేయడం ప్రజాస్వామ్యానికి శత్రుత్వంగా భావించాలి. ఇలాంటి ప్రకటనలు అవినీతిపరమైన నల్లధనం మాఫియా, మనీ లాండరింగ్ మాఫియా వలయాల ప్రమేయాన్ని సూచిస్తున్నాయని, ఇది రాష్ట్రంలో చట్టబద్ధమైన పరిపాలనకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో పాటు ఆయన్ను కలిసిన పేరులేని వ్యాపారులు, రియల్టర్లు మీద కూడా కేసులు నమోదు చేయాలని, నల్లధనం మాఫియా, మనీ లాండరింగ్ ద్వారా ప్రోత్సహించబడుతున్న ఈ కుట్రపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే పదవిలో ఉంటూ రాజ్యాంగాన్ని అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై త్వరలోనే స్పీకర్, గవర్నర్ లకు ఫిర్యాదు చేస్తామని శేరి సతీష్ రెడ్డి తెలిపారు. పాల్గొన్నవారు మేకల మైకల్, కొండల్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సాయి రెడ్డి, దేవ సహాయం, అక్బరుద్దీన్, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మధు యాష్కి గౌడ్ మాతృమూర్తి చిత్రపటానికి రాచకొండ సిపి నివాళులు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కి గౌడ్ మాతృమూర్తి అనసూయ ప్రథమ వర్ధంతి కార్యక్రమాలు హయత్ నగర్ టి.నగర్ కాలనీలోని వారి నివాసంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాచకొండ సిపి సుధీర్ బాబు విచ్చేసి అనసూయ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులుగా మధుయాష్కి గౌడ్ ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని,నేడు టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ గా రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని, అటువంటి బిడ్డకు జన్మనిచ్చిన అనసూయ జన్మ ధన్యమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, నియోజకవర్గ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళ నాయకురాలు భారీ సంఖ్యలో విచ్చేసి అనసూయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## బాలానగర్ కళ్యాణి నగర్‌లో నీటి కలుషితం

- ఆందోళనలో కాలనీవాసులు
- అనారోగ్య భారిన పడుతున్నామని కార్పొరేటర్‌కి సమస్య వివరించిన కాలనీవాసులు



**బాలానగర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ కళ్యాణి నగర్‌లో నీటి కాలుష్యం వల్ల కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే ఇది వారి ఆరోగ్యం, జీవనోపాధికి హాని కలిగిస్తుందని కాలుషితమైన నీరు తాగడం వలన కలరా, హెపటైటిస్ వంటి వ్యాధులకు కారణమావుతాయాన్ని కళ్యాణి నగర్ కాలనీ అధ్యక్షుడు వసంత్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ప్రజలతో కలిసి కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కి కలిసి సమస్యను వివరించారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ వెంటనే అధికారులతో ఫోన్ లో చర్చించి, తగు సూచనలు చేశారు. కళ్యాణి నగర్ లో కాలుష్య నీటి సమస్యను అరికట్టేందుకు, అలాగే లో ప్రెషర్ సమస్య పై అధికారులతో చర్చించినట్లు తెలిపారు. కాలనీ వాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఫ్రీ-బిల్ వర్తించేలా చర్యలు చేపట్టి సమస్య సత్వర పరిష్కారం కొరకు కృషి చేయాలని కార్పొరేటర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కళ్యాణ్ నగర్ వాసులు పాల్గొన్నారు.

## బాలానగర్‌కు చెందిన పరంజ్యోతికి అద్భుత ప్రదర్శనలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్




**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ చెందినకు 39 సం. ఎం.జె. పరంజ్యోతి అద్భుతమైన సంగీత ప్రదర్శనతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి అరుదైన ఘనత సాధించారు. గతేడాది డిసెంబర్ 1న విజయవాడలోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్‌లో లీడ్ మేనేజర్ ఆగస్టీన్ దాండింగి వేణుగోపాల్ నేతృత్వంలో ఏకంగా 1046 మంది కళాకారులు ఏకకాలంలో 'శంకరాభరణం' రాగాన్ని మొత్తం పూర్తి మూడు తాళాల్లో గంట పాటు ఆలపించి ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ న్యాయ నిర్ణేత రిచర్డ్ విలియమ్స్ స్టెన్నింగ్ పరిశీలించి ధృవీకరించారు. ఈ ఘనత సాధించినట్లు అధికారిక ధృవీకరణ డిసెంబర్ 9, 2024న ప్రకటించారు. దీనికి సంబంధించి మంగళవారం హైదరాబాద్‌లోని మణికొండలోని ది లైఫ్ చర్చ్‌లో బహుమతి పురస్కార కార్యక్రమం అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరంజ్యోతి ఆనందం వ్యక్తం చేస్తూ ఈ రికార్డు తన "నిజమైన విజయం" అని, తన "కృషి, పట్టుదల,"సంగీతం పట్ల అంకితభావానికి" నిదర్శనమని అన్నారు. ఈ అద్భుతమైన కార్యక్రమం కోసం తాను గత రెండేళ్లుగా సన్నద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రదర్శన జరిగిన రోజే పూర్తి రికార్డింగ్‌ను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రధాన కార్యాలయానికి పంపినట్లు పరమ జ్యోతి వివరించారు. క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, వారి రికార్డుకు సంబంధించిన అధికారిక ధృవీకరణ డిసెంబర్ 9, 2024న వారికి అందింది. ఈ అసాధారణ విజయం ఎం.జె. పరంజ్యోతికి వ్యక్తిగత గుర్తింపును తీసుకురావడమే కాకుండా, ఈ ప్రాంతంలోని గొప్ప సంగీత ప్రతిభను, వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. పరంజ్యోతి యొక్క అంకితభావం, 1046 మంది కళాకారుల యొక్క సమిష్టి కృషి సంగీత చరిత్రలో ఒక కొత్త మైలురాయిని సృష్టించింది. తద్వారా వారికి ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో సముచిత స్థానం లభించింది.

## మహిళలు మెన్ స్ట్రువల్ కప్, క్లాత్ ప్యాడ్‌లను వినియోగించాలి

- డీపీవో దేవకీదేవి





**కోహెడ, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** కోహెడ మండలంలోని తీగలకుంట పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళలు, యువతుల కోసం మెన్ స్ట్రువల్ కప్, క్లాత్ ప్యాడ్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళ మరియు శిశు సంక్షేమశాఖ అధికారి (డీపీవో) దేవకీదేవి హాజరై ప్రసంగించారు.ఆమె మాట్లాడుతూ, రుతు స్రావం అనేది ఒక సహజ ప్రక్రియ. ఇది అనారోగ్యం కాదు. దీనిపై బహిరంగ చర్చ జరగడం మహిళల అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది అని తెలిపారు. శానిటరీ ప్యాడ్స్ వాడకంతో పర్యావరణానికి హానికరం కలుగుతోందని, వీటి వ్యర్థాలు భూమిలో కలిసిపోవడానికి సంవత్సరాలు పడుతాయని పేర్కొన్నారు. మెన్ స్ట్రువల్ కప్‌లు, క్లాత్ ప్యాడ్‌లు ఆరోగ్యపరంగా మేలు చేయడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడతాయని చెప్పారు. క్లాత్ ప్యాడ్‌లు తిరిగి ఉతుక్కుని వాడుకునే అవకాశం ఉండటం వల్ల డబ్బు కూడా ఆదా అవుతుంది. ఇదే మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరోగ్యకరమైన మార్గం అని ఆమె అన్నారు.ప్లాస్టిక్ కెమికల్స్ కలిగిన శానిటరీ ప్యాడ్‌ల వాడకాన్ని తగ్గించి, మెడికల్ గ్రేడ్ సిలికాన్ తో తయారైన మెన్ స్ట్రువల్ కప్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. అనంతరం మహిళలకు ఉచితంగా మెన్ స్ట్రువల్ కప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ కోఆర్డినేటర్ అమీనా, ప్రత్యేక అధికారి కవిత, హెల్త్ సూపర్వైజర్ సుభద్ర, ఎంపీఓ శోభ, పంచాయతీ కార్యదర్శి నిహారిక, అంగన్వాడీ టీచర్లు, వివోఏలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పలు గ్రామాల మహిళ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజలకు చెరుకు రసం పంపిణి చేసిన గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** ఎండలో అల్లాడు తున్న ప్రజలుకు చల్లధనం కోసం మియాపూర్ డివిజన్‌కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ బస్టాండ్ వద్ద ఉచిత చెరుకు రసం కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు చెరుకు రసం పంపిణి చేశారు. ప్రజలకు ఎండవేడిమి నుండి ఉపశమనం లభించడం కోసం మంగళవారం రోజు మియాపూర్ డివిజన్ కు చెందిన నాయకులతో కలిసి చెరుకు రసం పంపిణీ చేస్తున్నట్లు,. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఆలోచిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని గణేష్ ముదిరాజ్ తెలిపాడు. ప్రతి ఒక్కరి గురించి ఆలోచించే స్ఫూర్తితో ప్రతీ సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు, ఇక ముందు ముందు కూడా మరిన్ని కార్యక్రమాలు చెపడుతామన్నారు.అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఎండలో అల్లాడుతున్న బాటసారులకు చల్లటి చెరుకు రసం ఆరోగ్యానికి ఎంతో మంచిదనీ, ప్రజలముఖాల్లో చిరునవ్వును చూద్దాం. ఇదే నిజమైన "మానవ సేవ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ శివారెడ్డి, జే. శ్రీను, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాల నివారణపై పలు విన్యాసాలు

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి)

జాతీయ అగ్నిమాక వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో స్థానిక కొత్త బస్టాండ్, పాత బస్టాండ్‌లో అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాల నివారణ పై పలు విన్యాసాలు





నిర్వహించారు.అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ కర ప్రతాలను పంపిణీ చేశారు.ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల అగ్నిమాపక అధికారి ఏ కృష్ణకాంత్, ఎల్ ఎఫ్ కే రవీందర్, ఆపరేటర్స్ ఏ మల్లేశం, బి వెంకటేశ్వర్లు, ఏ శంకరయ్య, ఫైర్ మాన్లు పి సంతోష్ ఏం కార్తీ, జి శ్రీనివాస్ ఎండి హకీమ్ లు పాల్గొన్నారు.

## జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారిని కలిసిన ఐకేపీ సెర్ప్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా ఐకేపీ సెర్ప్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం రోజున జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ ని, ఎపిడి చరణ్ దాస్ లను మర్యాద



పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతు జిల్లాలో ఐకేపీ సెర్ప్ కార్యక్రమాలు, మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి పథంలో అమలు చేయిస్తూ మహిళ సంఘాల అభివృద్ధి కి పాటు పడటం జరుగుతుందని, ఇలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా అదే స్ఫూర్తి తో విజయవంతం చేస్తామని, అలాగే ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మండల, గ్రామ సిబ్బంది తో కలిసి ఇబ్బందులు లేకుండా పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సేర్ప్ యూనియన్ అధ్యక్షులు కోల చక్రవర్తి, ఉపాధ్యక్షులు ఆనం శంకర్,ప్రధాన కార్యదర్శి పోతు నరహరి, సహాయ కార్యదర్శి దొంతుల సమత, కోశాధికారి యాచమనేని రమాదేవి, గౌరవ అధ్యక్షులు వోదెల గంగాధర్, సలహాదారులు జిసి. రాజయ్య, ఆర్.చంద్రకళ ఆయా మండలాల ఏపియంలు తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

కోనరావుపేట:ఏప్రిల్. 15(ప్రజాజ్యోతి) మండల కేంద్రంలోని మామిడిపల్లి కనగర్తి గ్రామాలలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైన మా దృష్టికి తీసుకువచ్చిన యెడల తక్షణమే సమస్యను పరిష్కరిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు అలాగే రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ రైతులకు నాణ్యమైన విద్యుత్ తో పాటు ఎరువులు మేలైన విత్తనాలను ప్రభుత్వం తరఫున అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్ మరియు కొనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య వైస్ చైర్మన్ భూమి రెడ్డి డైరెక్టర్లు శ్రీనివాసరెడ్డి మల్లరెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ కిషన్ రెడ్డి మాజీ సర్పంచులు కచ్చకాయల బాల్ రెడ్డి బాపురెడ్డి లక్ష్మారెడ్డి నారాయణ భారతి నరసయ్య దేవరాజ్ మైపాల్ రెడ్డి శంకర్ శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## నెల 20న ఖనిలో యువ కార్మిక సదస్సు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి

గోదావరిఖని , ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :

సింగరేణి కార్మికుల హక్కుల సాధన,సంస్థ పరిరక్షణ కోసం గోదావరిఖని ఈ నెల 20న యువ కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నట్లు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి



కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం తెలిపారు.మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,యూనియన్ గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం హాజరుకానున్నట్లు చెప్పారు.సింగరేణి లో మరో ఐదు సంవత్సరాల వరకు బొగ్గు నిల్వలు ఉన్నాయని,కొత్త గనులు వస్తేనే సింగరేణికి మనుగడ ఉ ందన్నారు.లేకుంటే యువ కార్మికులకు ఉద్యోగ భద్రత కరువయ్యే ప్రమాదం ఉ ందన్నారు.సంస్థ పరిరక్షణ,కార్మికుల సంక్షేమం కోసం ఈ సదస్సులో పలు నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని,ఈ సదస్సులో యూనియన్ నాయకులు,కార్యకర్తలు,యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆరెల్లి కోరారు.ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్ దొంత సాయన్న,డిపార్ట్మెంట్ కార్యదర్శి బలుసు రవి,నాయకులు చంద్ర మోహన్,రాజకిషోర్,ఊరడి అంజయ్య పాల్గొన్నారు.

# ఇందిరా భవన్‌లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ విశ్వా వసు నామ నూతన సంవత్సరంలో దేశంలో మొదటిసారిగా తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ చేయడం శుభపరిణామం.సన్న బియ్యం పంపిణీ తో దళారీ వ్యవస్థ కనుమరుగు అయింది.గుజరాత్ రాష్ట్రంలో బియ్యం రీసైక్లింగ్ అవుతున్నాయి.నవ భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతినీ పురస్కరించు కొని నూతన అధ్యాయం ప్రారంభం అయింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాజమాన్య హక్కులు హరించబడ్డాయి.భూ యజమాని హక్కులు మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం కల్పించలేదు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ధరణి తో కలుగుతున్న ఇబ్బందులు తొలగించి, ధరణి రద్దు చేసి యాజమాన్య హక్కుల కల్పన పై హామీ ఇచ్చామన్నారు. భూములు వివరాలు ఎవరైనా చుసుకునేల భూ భారతి చట్టం తో పారదర్శకత భూ సమస్యలు పరిష్కరించుకునేలా దరఖాస్తు చేసుకోవచ్చు.ఆర్డిఓ, కలెక్టర్ కు ఫిర్యాదు చేసే అవకాశం కల్పించింది.మ్యుటేషన్ లో కూడా వివాదాలకు తావులేకుండా భూ భారతి రూపొందించారు.దేశంలో ఒక్క తెలంగాణలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ అమలు అవుతోంది.గతంలో సీఎం జగన్ మోహన్ కూడా ఆంధ్రా ప్రదేశ్ లో భూ సమస్యల పరిష్కారం కోసం చట్టాన్నీ రూపొందించారు.రైతాంగానానికి ఆత్మ బంధువు.గ్రామ స్థాయిలో ప్రభుత్వం అంటేనే రెవెన్యూ గత ప్రభుత్వానికి ఏం కోపమో ఏమో గానీ గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను కనుమరుగు చేశారు.గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారీ తిరిగి పునః ప్రారంభించడం తో సమస్యలకు పరిష్కారం కోసం రూపొందించడం నూతన అధ్యాయం మొదలయింది.డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్ ను ఒక హక్కుగా కల్పించారు.సుప్రీం కోర్టు ఉత్తర్వుల తదుపరి మొదటి సారి తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది.సామాజిక ,ఆర్థిక వేనకబాటు తనాన్ని పరిగణలోకి తీసుకొని బలహీన వర్గాలు, మైనార్టీలకు 29శాతం రిజర్వేషన్ అమలుతోపాటు కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు హై కోర్టు ఉత్తర్వుల తో డెడికేషన్ కమిషన్ సర్వే చేపట్టి 56 శాతం ఉన్నట్లుగా నిర్ధారించారు.అన్ని రాజకీయ పార్టీలు బలహీన వర్గాలకు ఏకగ్రీవంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేశారు. ప్రభుత్వంతో పాటు వివిధ రాజకీయ పార్టీలు కూడా బాధ్యతగా భావించాలి.కేంద్ర ప్రభుత్వం ఆర్థిక వెనకబాటు తనాన్ని పరిగణనలోకి తీసుకొని రిజర్వేషన్ లేని కులాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగాన్ని సవరించి, అమలు చేస్తున్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ



రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలి. పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి లేనిపక్షంలో ఆర్డినెన్స్ జారీ చేసి 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించి 9 వ షెడ్యూల్ లో చేర్చాలి అని ఆకాంక్షిస్తున్న.ప్రధానమంత్రి మోడీ చొరవ తీసుకొని రిజర్వేషన్ బిల్లు ఆమోదింపచేయాలి.పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతోందని విలేకరులు అడిగిన ప్రశ్నకు జీవన్ రెడ్డి స్పందిస్తూ.నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేసిన.పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న. దశాబ్దకాలం ఒంటరిగా పోరాటం చేసిన.2014 లో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పని చేసిన.2019 లో దశాబ్ద కాలం శాసన మండలి లో ఏకైక కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా బీ ఆర్ ఎస్ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేశారు.పార్టీ లో నా సీనియారిటీ కి స్థానం ఏమిటి అనే భావన నాలోనూ ఉంది.పార్టీ మారుతనని ఎలా అనుకుంటున్నారని విలేకరులకు జీవన్ రెడ్డి ఎదురు ప్రశ్న వేశారు.

## భూ భారతి చట్టంపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలి: జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**భూ భారతి అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి**

**భూ భారతి చట్టం అమలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 15, (ప్రజాజ్యోతి)

తెలంగాణ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా





ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం ప్రజావాణి దరఖాస్తులను ఇక నుంచి ప్రతి వారం స్క్రూటినీ చేయడం జరుగుతుందని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.భూ భారతి చట్టం పై తహసిల్దారులు రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ భారతి చట్టం యొక్క గెజిట్, రూల్స్ ను రెవెన్యూ శాఖ లో ప్రతి అధికారి తెలుసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. భూ పరిధి చట్టం ప్రకారం ఇకపై రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అవుతుందని అన్నారు.వాటికీ సంబంధించిన షెడ్యూలు, వెన్యూ లను తయారు చేసుకోవాలని అన్నారు .ప్రతి రోజు కనీసం 2 అవగాహన కార్యక్రమాలు జరగాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు,రైతులు,ఇతర ప్రజలు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.భూ భారతి చట్టం ముందస్తుగా రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి, అక్కడ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించి జూన్ నెలలో పట్టాలు పంపిణీ చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.మన జగిత్యాల జిల్లాలో భూ భారతి చట్టం అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం మన వద్ద పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఫెన్సింగ్, మార్కింగ్ ప్రక్రియను తహసిల్దార్ లు పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు,తహసిల్దార్ లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి లబ్ధిదారుల జాబితా సేకరించాలి**

**ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన దరఖాస్తుల తుది పరిశీలన**

**ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**






పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 15 :

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరమ్మ ఇండ్ల పథకం పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, మనకు వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పై ప్రత్యేక ప్రాధాన్యత కేటాయించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన 3,500 ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాలు ఎంపిక చేసిన గ్రామాలలో కొన్ని ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ తయారు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అర్హత ఉండి ఇంటి స్థలం ఉ న్న దరఖాస్తుల సంఖ్య ప్రాతిపదికగా సదరు గ్రామాలకు, వార్డులకు ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గ్రామాలు, వార్డులలో ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించి, అర్హుల జాబితాలో నుంచి మొదటి విడత మంజూరు చేసేందుకు గ్రామానికి అలాట్మెంట్ చేసిన ఇండ్ల సంఖ్యకు 25 శాతం బఫర్ తో లబ్ధిదారుల ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు.ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి 25 శాతం బఫర్ తో ప్రతి గ్రామానికి/ వార్డుకు అలాట్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల కు లబ్ధిదారుల జాబితా వివరాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీల నుంచి సమాచారం రాకపోతే సంబంధిత ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఎంపీడీఓ లకు సూచించారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్ల లబ్ధిదారులకు ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడి ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని, ఎవరైనా అనర్హులు ఉంటే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. మే 1,2025 న ప్రతి గ్రామంలో అర్హుల జాబితా అతికిస్తామని, జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యుల తుది ఆమోదంతో మే ఐదు లోపు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలు పంపిణీ మండల కేంద్రాలకు అందించడం జరుగుతుందని అన్నారు.మండలాల వారిగా స్థానిక ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీకి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ కమిటీ లో నుంచి జాబితా తెచ్చుకునే అంశంలో అధికారులు, ఆర్డిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆన్ లైన్ దరఖాస్తు నమోదుకు ఏప్రిల్ 25 వరకు గడువు పొడిగింపు

### జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 15:

అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆన్ లైన్ దరఖాస్తు నమోదుకు ఏప్రిల్ 25 వరకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఆర్మీ రిక్రూట్మెంట్ 2025-26 సంవత్సరానికి అగ్నిపథ్ పథకం కింద అగ్ని వీర్ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ గడువును అధికారికంగా ఏప్రిల్ 25 వరకు పొడిగించడం జరిగిందని, ఆశా వాహ అభ్యర్థులు దేశ సేవ చేయడానికి అవకాశం కల్పించాలని ఉద్దేశంతో ఈ గడువు పొడగించారని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 25 లోగా www.joinindianarmy.nic.in వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2 లక్షల చెక్కు అందుచేత

**వైద్య చికిత్స కోసం రెండు లక్షల ఎల్ఓసి మంజూరు చేపించిన మంత్రి శ్రీధర్ బాబు**

ముత్తారం ఏప్రిల్ ,15 (ప్రజాజ్యోతి):

మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మండలంలోని ఒడేడు



గ్రామానికి చెందిన మహమ్మద్ చాంద్ పాషా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పటల్ చేరి వైద్య చికిత్స కొరకు సహాయం కోరి మంత్రి శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మహమ్మద్ చాంద్ పాషా కి వైద్య చికిత్సకి సంబందించి రెండు లక్షల రూపాయల ను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించరు. చెక్కును శ్రీధర్ బాబు ప్రత్యేక ఆస్పత్రి సహాయకులు మంగళవారం రోజు వారి కి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి బాబు కి. వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఏప్రిల్ 29 లోపు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 15:

ఏప్రిల్ 29 లోపు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సు కోసం



దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1వ తేదీ నుంచి టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ 42 రోజుల సమ్మర్ ట్రైనింగ్ కోర్స్ శిక్షణ పొందేందుకు ఏప్రిల్ 17 నాటికి 18 నుంచి 45 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు , సెకండరీ స్కూల్ సర్టిఫికెట్, లోయర్ గ్రేట్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ ఉ త్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు.ఆసక్తి అర్హులైన అభ్యర్థులు www.bse.telangana.gov.in వెబ్ సైట్ నుంచి దరఖాస్తులను, అడ్మిషన్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ 29లోగా ఆయా దరఖాస్తులను ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం కరీంనగర్ నందు అందజేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బెంచ్ ప్రెస్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన శంకర్ రావు

– అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి:
ఉమ్మడి ఖమ్మం జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాస్టర్ టీం ను సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు కైవసం చేసుకొన్నారు. దీనిలో భాగంగా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో కోచ్ జివి రామిరెడ్డి దగ్గర శిక్షణ తీసుకున్న 72 సంవత్సరాల డివి శంకర్రావు గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని కూడా వైద్యుల పర్యవేక్షణ లో




మాస్టర్ 4 విభాగంలో 83 కేటగిరీలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించిన డివి. శంకర్ రావుకు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం శాసనసభ పరిధిలోకి వచ్చే ప్రజలు అందరూ బైపాస్ సర్జరీ అయినా కానీ గోల్డ్ మెడల్ సాధించిన డివి. శంకర్ రావు ని ఆదర్శంగా తీసుకుని, తమకు అనారోగ్య సమస్యలు వున్నాయి అని చెప్పి వైద్యుల పర్యవేక్షణ లో రోజూ చేసే వ్యాయామానికి దూరంగా ఉండి మరింత అనారోగ్యం కు గురికావొద్దని తెలిపారు. బైపాస్ చేయించుకున్న వ్యక్తితో గోల్డ్ మెడల్ సాధించటంలో శిక్షణ ఇచ్చిన జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, అసోసియేషన్ సభ్యులను అభినందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డా. శివరామకృష్ణ ప్రసాద్, ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు ఏక రూప దుస్తుల క్లాత్ పంపిణీ

**కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు**

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి :
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం కల్పిస్తున్న






వసతులను తెలియజేస్తూ, ఆయా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కార్యచరణను రూపొందించారు . పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచాలి అని తెలియజేశారు. పాఠశాలలో పర్యావరణ క్లబ్బును ఏర్పాటు చేయాల. విత్తనాలను సేకరించాలని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు . కమ్యూనిటీ కోఆర్డినేటర్ జ్యోతి ఏకరూప దుస్తులను ఎలా కుట్టాలో టైలర్లకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు సంబంధించిన వస్త్రాలను టైలర్ లకు అందజేశారు . ఈ కార్యక్రమంలో మండల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టైలర్లు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత


ఇల్లందు, ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నుండి కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ఫిట్ అయిన కార్మికుల వారసుడికి మంగళవారం ఏరియా



జిఎం వీసం. కృష్ణయ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని బాధ్యతగా పనిచేయాలని, అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందన్నారు. పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, సంబంధిత అధికారులు తెలిపిన రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సింగరేణిలో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులు, కుటుంబాన్ని పోషించాలన్నారు. రామగుండం-1 ఏరియా భూగర్భ గనిలో పనిచేయుటకు నియామక ఉత్తర్వులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి కె. సాయిస్వరూప్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, నాయకుడు యాదగిరి, గుర్తింపు సంఘ నాయకుడు యన్. లచ్చిరాం, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## హెచ్ టి విద్యుత్ వినియోగదారుల అవగాహన

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :



విద్యుత్ –నార్త్ర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అఫ్ తెలంగాణ లిమిటెడ్ ఖమ్మం సర్కిల్ పరిధిలో హెచ్ టి విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు 17.04.2025 తారీకున ఉదయం 11.00 నుండి 13.00 గంటల వరకు ఖమ్మం సర్కిల్ ఆఫీస్ మామిళ్ళగూడెం సాయిబాబా గుడి దగ్గర జరుగును కావున ఈ సమావేశం లో సూపరింటెండింగ్ ఇంజనీర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, డివిజనల్ ఇంజనీర్స్ మరియు అకౌంట్స్ స్టాఫ్ హాజరై సంబంధిత వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తారు కావున హెచ్ టి విద్యుత్ వినియోగదారులు ఈ సదావకాశము ఉపయోగించు కోగలరనీ కోరుచున్నాము.

# రజతోత్సవ సభకు గులాబీ శ్రేణులు కదం తొక్కాలి

**ఎంపి (రాజ్యసభ) వద్దిరాజు రవిచంద్ర, మాజీ ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు**

ఇల్లందు, ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి:
భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ శ్రేణులు కదం తొక్కి విజయవంతం చేయాలని ఎంపి (రాజ్యసభ) వద్దిరాజు రవిచంద్ర, మాజీ




ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావులు పిలుపునిచ్చారు. మంగళవారం ఐత ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ లో ఈనెల 27న నిర్వహించ తలపెట్టిన పార్టీ 25వ ఆవిర్భావ వేడుకలు అంబురానంటరనున్నాయని ఈ వేడుకల్లో తెలంగాణ ప్రజానీకం పాల్గొనాలన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో ప్రజలను వంచిస్తూ చేతకాని పాలన చేస్తున్నారని ప్రజలు విస్తు పోయారని రజతోత్సవ సభలో కెసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు వేచి చూస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం నుంచి 500 మంది సభకు తరలివచ్చేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన తలొగ్గేది లేదని భవిష్యత్తు బారాసదే అని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో గులాబీ





జెండా ఎగరడం ఖాయమన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారికే టిక్కెట్లు పక్కాగా ఇస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ శ్రేణులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని రెడ్ బుక్ లో రాస్తున్నట్లు, వచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వంలో సరైన గుణపాఠం చెప్పడం జరుగుతుందన్నారు. గులాబీ జెండా రాష్ట్ర ప్రజల అండా అని, కేసిఆర్ శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసి తప్పు చేశామని ప్రజలు ఆలోచిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి నియోజకవర్గంలోని గ్రామానికి, గల్లికి సిసి రోడ్లు వేయడం జరిగిందని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ ను మరల అధికారంలోకి తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ముందుగా జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పలు వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. అనంతరం రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్ నాయక్, నాయకులు లక్కినేని సురేందర్, పరుచూరి వెంకటేశ్వర్లు, ఎస్. రంగనాథ్, సిలివేరు సత్యనారాయణ, శీలం రమేష్, బొమ్మెర వరప్రసాద్, ఖమ్మంపాటి రేణుక, జెకె శ్రీను, నెమలి ధనలక్ష్మి, దేవీలాల్ నాయక్, దాస్యం ప్రమోద్, చీమల సుజాత, కటకం పద్మావతి, గంగుల సత్యనారాయణ, జాఫర్ హుస్సేన్, అబ్దుల్ నభి, కృష్ణారెడ్డి, గిన్నారపు రాజేష్, ఘాజీ, రబ్బు, చిదంబరం, అచ్చయ్య, రాధాకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల లబ్ది అర్హులకు అందేలా పకడ్బందీగా కార్యాచరణ చేపట్టాలి

**రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలి**

**వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలి**

**రెవెన్యూ సదస్సులకు కార్యాచరణ చేపట్టాలి: ఖమ్మం జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ శ్రీజ**

**రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు, భూ భారతి పై అధికారులతో సమీక్ష చేసిన ఇంచార్జ్ కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల లబ్ది అర్హులకు అందేలా పకడ్బందీగా కార్యాచరణ అమలుచేయాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం ఇంచార్జ్ కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు,





త్రాగునీరు, భూ భారతి లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టినట్లు, ఈ పథకం ద్వారా చిన్న తరహా పరిశ్రమలు లేదా యూనిట్ల ఏర్పాటుకు యువతకు సబ్సిడీతో 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎస్సి కార్పొరేషన్ ద్వారా 29091, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 14220, బీసీ కార్పొరేషన్ ద్వారా 41881, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 6658 దరఖాస్తులు, మొత్తంగా 91850 దరఖాస్తులు సోమవారం నాటికి అందినట్లు, అన్ని దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ పూర్తిచేసినట్లు ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయమై అర్హులై, ప్లాట్లు ఉన్న ఎల్1 జాబితాను ఎంపిడివో సంతకంతో తీసుకొని, ఆమోదం కొరకు ఇందిరమ్మ కమిటీ ముందు ఉంచాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదం తర్వాత మండల ప్రత్యేక అధికారి ఆయా జాబితాను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యుల ఆమోదం కొరకు సమర్పించాలన్నారు. ఇంచార్జ్ మంత్రుల ఆమోదం తప్పనిసరి అని తెలిపారు. వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగునీటికి ఎక్కడా సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. నియోజకవర్గాల వారిగా కావాల్సిన పనుల విషయమై నివేదిక సమర్పించాలన్నారు. ఇంట్రా, గ్రిడ్ లకు 1 లేదా 2 బఫర్ లు పెట్టాలన్నారు. క్రొత్తగా కాలనీలు, హాబీటేషన్ లు ఏర్పడ్డ చోట పైప్ లైన్ పొడిగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వనరుల మరమ్మత్తులు, ప్రత్యామ్నాయ వనరులు, వనరులు లేనిచోట మున్నగు వాటికి ఖర్చు విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అత్యవసర త్రాగునీటి అవసరాల నిమిత్తం కలెక్టర్ వద్ద నిధుల మంజూరికి పనుల గుర్తింపు వెంటనే చేపట్టాలన్నారు. భూ భారతి అమలుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. భూ భారతి అమలు విషయమై పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని తెలిపారు. మండల హెడ్ క్వార్టర్స్ లో భూ భారతి చట్ట అమలుపై అవగాహన కార్యక్రమం చేపడతామన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల ఏర్పాటుకు షెడ్యూల్ రూపొందించాలన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల విజయవంతానికి తహసీల్దార్, ఎంపిడివో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో లబ్ధిదారుల సమీకరణ, అవగాహన కల్పనకు పటిష్టమైన ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎంపిడిఓ లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం - మహబాద్ రోడ్డుకు వనజీవి రామయ్య పేరు పెట్టాలి: వద్దిరాజు

**రామయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎంపీ వద్దిరాజు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
తన జీవితం మొత్తం మొక్కలు నాటడానికే అంకితం చేసిన పద్మశ్రీ దరిపల్లి



రామయ్య ధరిత్రి ఉన్నంతకాలం చిరస్థాయిగా నిలిచి ఉంటారని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇటీవలే మృతి చెందిన వనజీవి రామయ్య కు మంగళవారం రవిచంద్ర నివాళులు అర్పించారు. రెడ్డిపల్లి లోని ఆయన నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వద్దిరాజు మాట్లాడుతూ.. రామయ్య పేరు ఎప్పటికీ గుర్తుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం – మహబూబాబాద్ రోడ్డుకు వనజీవి రామయ్య మార్గ్ పేరుతో నామకరణం చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు. ఖమ్మం నుంచి రెడ్డిపల్లి వరకు 8 కిమీ మేర వనజీవి రామయ్య మొక్కలు



నాటారని గుర్తు చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఆ చెట్లన్నీ కూల్చేసినందున, మళ్ళీ అదే వరసలో మొక్కలు నాటి.. సంరక్షించి రామయ్య కు నివాళులు అర్పించాలని కోరారు. ఈ విషయం లో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. రామయ్య చరిత్ర భావి తరాలకు తెలిసేలా కర్ణాటక తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా పాఠ్య పుస్తకాల్లో ఆయన చరిత్ర ను ప్రవేశ పెట్టాలని ఎంపీ రవిచంద్ర కోరారు. జిల్లాలో కూడా ఆయన స్మారకం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఏప్రిల్ 17 న మహిళలకు జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**డిగ్రీ అర్హత గల మహిళలు మాత్రమే జాబ్ మేళాకు హాజరు కావాలి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 17న గురువారం ఉదయం 10.00 గంటలకు ఖమ్మం గాంధీ చౌక్ లోని కోటక్ మహీంద్రా బ్యాంకు పైన ఉన్న రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30-45 సంవత్సరాల వయస్సు కలిగి, డిగ్రీ పాసైన మహిళలు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని, ఎంపికైన వారు ఖమ్మం జిల్లాలో పనిచేయవలసి ఉంటుందని అన్నారు. మొత్తం 20 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో మహిళలు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల పటిష్ట అమలుకు నియోజకవర్గ ప్రత్యేక అధికారుల నియామకం: ఉత్తర్వులు జారీచేసిన ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా పటిష్ట పర్యవేక్షణకు నియోజకవర్గ స్థాయి ప్రత్యేక



అధికారులను నియమిస్తూ ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం నియోజకవర్గానికి జెడ్పి సిఇఓ దీక్షా రైనా, పాలేరు కు ఎస్డీసి ఎం. రాజేశ్వరి, మధిర కు జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, వైరా కు డివిజనల్ పంచాయతీ అధికారి టి. రాంబాబు, సత్తుపల్లి నియోజకవర్గానికి ఎల్. రాజేంద్ర గౌడ్ లు ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఆ ఉత్తర్వుల్లో తెలిపారు. దరఖాస్తుల సర్వే, వందశాతం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తారన్నారు. పథకాల గ్రౌండింగ్ కు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలని, ఒక్క ఫిర్యాదు రాకుండా ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ చేపట్టాలని ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు.

## సీఎం ను కలిసిన ఎమ్మెల్యే మట్టా

**శైలో బంకర్ అభివృద్ధికి నిధులు కావాలని సీఎంకి వినతి**

సత్తుపల్లి ఏప్రియల్15(ప్రజా జ్యోతి):
ఎన్నో సంవత్సరాలుగా కిష్టారం లోని అంబేద్కర్ కాలనీ చెందిన గ్రామస్తులు సైలో బంకర్ వల్ల ప్రాణాలు కోల్పోతూ, అనారోగ్యానికి గురి అవుతుండగా, శైలో బంకర్ తీసేయాలని ఇటీవల నిరాహార దీక్ష చేపట్టారు. వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హామీ



ప్రకారం మీకు న్యాయం చేస్తాను,దీక్ష విరమించండి అనే మాట తోటి దీక్షను విరమించారు.
మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డిని ఆయన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి కిష్టారం బాధితులు పూర్తి వివరాలను అందజేశారు. శైలో బంకర్ వల్ల భవిష్యత్తులో ఇంకా నష్టాలు జరుగుతాయని,ఆ బాధితులకు న్యాయం చేయాలని ఆయనకు విన్నవించారు. అదేవిధంగా అభివృద్ధికి నిధులు కావాలని విన్నవించగా త్వరలో పరిష్కారం చూపుతాను హామీ ఇచ్చారు.

## 1000 గోల్డెన్ డేస్ అత్యంత విలువైన రోజులు: ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి

సత్తుపల్లిఏప్రియల్15(ప్రజా జ్యోతి)
గర్భిణీ, బాలింతలకు 1000 గోల్డెన్ డేస్ అత్యంత విలువైనవని ఐసిడిఎస్ కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. కల్లూరు పట్టణంలోని ఐదు, 14 అంగనవాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు,తల్లులకు నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో సంధ్యారాణి మాట్లాడుతూ గర్భిణి దశ నుంచి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాలు నిండే వరకు మధ్య రోజుల్ని 1000 గోల్డెన్ డేస్ గా నిర్ణయించారన్నారు. ప్రాముఖ్యత గల కీలకమైన వెయ్యి రోజుల్లో న్యూరాన్స్ కలయిక వలన పిల్లల మెదడు అభివృద్ధి 90% పూర్తవుతుందని,అందువలన తౌజండ్ డేస్ ని గోల్డెన్ డేస్ గా పరిగణించా రన్నారు. కీలకమైన వెయ్యి రోజుల్లో గర్భిణీలు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషక విలువలు కలిగిన ఆహారం గురించి వివరించారు. వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే రక్తహీనత సమస్యలు రాకుండా ఉంటాయని, సుఖ ప్రసవం అవుతారని అన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో టీచర్ ఇచ్చే సలహాలు,సూచనలు పాటిస్తూ సరియైన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు జమున,పద్మావతి,ఆయా జీవిత తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# భూముల అమ్మకంలో బీఆర్ఎస్‌తో పోటీ

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు. మీడియాతో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా పలు కీలక అంశాలపై స్పందించారు. తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించనున్నట్టు వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ.. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాలకే అధ్యక్షుల నియామకం జరిగిందని, నన్ను జాతీయ అధ్యక్షుడిగా చేయాలన్న ప్రతిపాదన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం పార్టీలో కానీ, కేంద్ర ప్రభుత్వంలో కానీ చర్చలో లేదని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను అనుసరించి భవిష్యత్తులో బీజేపీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వాన్ని నడపాలనే పద్ధతికి తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. భూములు అమ్మడం, అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు... ఇవే ఆదాయం సమకూర్చే మార్గాలుగా ఈ ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే మార్గాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని చెట్ల కొట్టడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్క చెట్టును కొట్టాలన్నా అనుమతి అవసరం. కానీ, ప్రభుత్వం



చట్టాలను ఉల్లంఘిస్తూ హెచ్‌సీయు భూముల్లో చెట్లను కూల్చుతోందని విమర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు ఉన్నాయని, తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టు-బడి ఉన్నానని స్పష్టం చేశారు. అక్కడ జంతువులు ఉ ంది అవాస్తవమా అంటూ ప్రశ్నించారు. అలాగే, ఈ భూముల వెనుక మా ఎంపీ ఉంటే ఆ పేరును బయటపెట్టండని, ఎవరు అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే అంటూ ఘాటుగా వ్యాఖ్యా నించారు. యూనివర్సిటీ-అధికారులు కూడా ఈ భూములు హెచ్‌సీయువే అని స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు. అలాగే హైదరాబాద్ లో ఉన్న పలు బిల్డింగ్ ల్లో ఎ÷-లాట్ లు ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొనేందుకు ఎవరు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము పోరాడడం లేదు.. అక్కడ గ్రీనరీ అలానే ఉండాలని మా పోరాటమని అన్నారు. ఐఈ÷ఖ లో జంతువులు ఉన్న మాట వాస్తవం.. నా మీద కేసు పెట్టిన ఎదుర్కోవడానికి నేను సిద్ధం, ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. వేరే రాష్ట్రం వ్యాపారస్తులు ఇక్కడ ప్రభుత్వాన్ని కూల్చుతారు వారికేమి పని.. వక్ఫ్ చట్టం పై ఆందోళన చేయడం అంటే భూ బకాసురులకు వత్తాసు పలికినట్టే అని వ్యాఖ్యానించారు. ఎంఐఎం కబ్జా దారులను పోగేసి ఆందోళన చేస్తుందని, కాకపోతే పేద ముస్లిములకు మాత్రమే ఆందోళన చేసే హక్కు వాళ్లకు ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం వల్ల ఏమి నష్టమో చెప్పాలని.. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగదని, వక్ఫ్ చట్టం పైన మేము మా మేనిఫెస్టోలో పెట్టే చేశామని తెలిపారు. ఇక్కడ కూడా మైనారిటీ- వర్గాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఈ నెల 17న సన్నాహక సమావేశం ఉందని తెలిపారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు వక్ఫ్ బోర్డు కు సంబంధం లేదని, మజీదుల ద్వారా వచ్చే ఆదాయంతో వక్ఫ్ బోర్డు నడవదన్నారు. ఎన్నికలన్నప్పుడు ఓటర్లందరిను కలుస్తాం.. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఈ పార్టీ.. ఆ పార్టీ.. అని కాకుండా అందరినీ ఓట్లు- అడుగుతామని అన్నారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆ పార్టీ పక్కన చేరి ఎంఐఎం ప్రాభల్యం పెంచుకుంటు-ందని అన్నారు. ఎంఐఎం చిన్నగా న్యూ సిటీ- లోకి వచ్చిందని.. ఎర్రగడ్డ, బొరబండ లాంటి చోట్ల ఆ పార్టీ కార్పొరేటర్ లు గెలిచారని అన్నారు. భవిష్యత్ లో హైదరాబాద్ ను కబ్జా చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకి బిగ్ బాస్ అసదుద్దీన్ ఒవైసీ అని కామెంట్ చేసారు.

# ఆర్థిక వ్యవస్థలో పురోగతి

మొదటిపేజీ తరువాయి..

ఇది హైదరాబాదులోని కాగ్నిజెంట్ క్యాంపస్ లోపలే ఉంటుందని కంపెనీ పేర్కొంది. వాస్తవానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా వర్క్ చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ జీసీసీ ఏర్పాటు- ద్వారా మార్చి 2026 నాటికి కొత్తగా 1000 హై వ్యాల్యూ కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని




వెల్లడించాయి. ఈ సెంటర్ బ్యాంకింగ్ సంస్థలకు రానున్న కాలంలో థర్డ్ పార్టీ సంస్థలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని జీసీసీ పేర్కొంది. హైదరాబాద్‌లో దాదాపు 57,000 మంది సిబ్బందిని కలిగి ఉన్న కాగ్నిజెంట్, దాని ప్లాట్‌ఫారమ్‌లైన న్యూరో, ఎ÷-లోసోర్స్‌లను ఉపయోగించి సిటిజన్స్ జీసీసీకి అదనపు శక్తిని ఇవ్వనుంది. అలాగే క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ-, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల్లో భవిష్యత్తు అవసరాలకు తగిన ఉత్పత్తులను కంపెనీ అందించనుంది. అమెరికా చెందిన సిటిజన్స్ సంస్థ, కాగ్నిజెంట్ చేతులు కలపటంపై తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో ఆవిష్కరణలకు ప్రపంచ ప్రధాన కార్యాలయంగా మారిందని కాగ్నిజెంట్ ప్రతినిధి నాగేశ్వర్ చెరుకుపల్లి అన్నారు. పైగా అనేక జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ డెస్టినేషన్ గా మారింది. ప్రస్తుతం హైదరాబాదులో అత్యుత్తమ టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటమే ప్రపంచ దేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలను ఆకట్టుకోవటానికి కారణంగా నిపుణులు చెబుతున్నారు.

# మానసిక, శారీరక వైకల్యంతో బాధపడే పిల్లలకు బాసటగా భవిత కేంద్రాలు

## భవిత కేంద్రాల ఆధునికీకరణ చేపట్టాలి: ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ
## భవిత కేంద్రాల ఆధునికీకరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి: మానసిక, శారీరక వైకల్యంతో బాధపడే బాలలకు భవిత కేంద్రాలు బాసటగా నిలవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భవిత కేంద్రాల ఆధునికీకరణ పై ఇంచార్జ్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 భవిత కేంద్రాలు ఉన్నట్లు, ఇందులో ప్రత్యేక అవసరాల పిల్లలు విద్యతో పాటు, వారిని సాధారణ పిల్లలుగా తీర్చిదిద్దుటకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని భవిత కేంద్రాలను, మోడల్ అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దినట్లుగా, మోడల్ భవిత కేంద్రాలుగా చేయాలన్నారు. మోడల్ భవిత కేంద్రాల్లో ఏమేం అవసరాలు ఉన్నాయో, నిష్ణాతులైన బృందం, కాంపౌండ్ వాల్, టాయిలెట్లు, బెంచీలు, ఉపకరణాలు, వీల్ చైర్ లు తదితర అన్ని రకాలుగా సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. భవిత కేంద్రాల్లో పిల్లలు ఎక్కువగా నమోదై, అవసరాలు ఉన్న దానిని పూర్తిస్థాయిలో ఆధునికీకరణ కు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఒకవేళ భవనం శిథిలావస్థలో ఉంటే, క్రొత్త భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకుగాను ప్రతిపాదనలు సిద్ధం చేసి




శనివారం లోగా సమర్పించాలన్నారు. అవసరమున్న చోట రవాణాకు బస్ సౌకర్యం గురించి ప్రణాళిక చేయాలన్నారు. భవిత కేంద్రాల్లో ఉపకరణాలు, వసతుల కల్పనకు ఏర్పాటుచేసిన 3 మెన్ కమిటీ భవిత కేంద్రాల క్షేత్ర స్థాయి తనిఖీలు చేసి, కేంద్రంలో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి, ఏలాంటి డిజైన్, కావాల్సిన వసతులు, ఉపకరణాల గురించి కార్యాచరణ చేయాలన్నారు. మే నెలలో చేపట్టి బడి బాట కార్యక్రమంలో ఐఈఆర్పీ లు ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు సర్వే చేపట్టి, వారు ఏ పాఠశాల ఎక్కడ విద్య నభ్యసించుచున్నది, ఒకవేళ ఇంట్లోనే ఉంటే దగ్గర్లోని భవిత కేంద్రానికి మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డోర్ టు డోర్ సర్వే చేపట్టి, ఈ ప్రక్రియ ఖచ్చితత్వం తో చేయాలన్నారు. సర్వేలో వైకల్యంతో బాధపడే వారిని గుర్తించి, వారిని భవిత కేంద్రాలకు రప్పిస్తూ, వైద్య సేవలతో మెరుగయ్యేలా తీర్చిదిద్ది, సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్య అందించాలన్నారు. ఫిజియోథెరపి, యోగా, వ్యాయామాలు చేయించుటకు చర్యలు తీసుకోవాలని, అభ్యాసనా సామర్థ్యం పెంపొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. జనాభాలో 1.4 శాతం ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉంటారని, ఈ దిశగా సర్వే ప్రాపర్ గా చేపట్టాలన్నారు. మండలాల వారిగా పదో తరగతి పూర్తయినవారి జాబితా తీసుకొని, వారు ప్రభుత్వ కళాశాలల్లో నమోదు అయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, వీటితోపాటు ప్రభుత్వ కెజిబివి, రెసిడెన్షియల్ కళాశాలలు ఉన్నట్లు, వీటిలో 100 శాతం నమోదులు జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, విద్యాశాఖ ఆర్ఎంఓ రాజశేఖర్, 3 మెన్ కమిటీ సభ్యులైన మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్, కొత్తపల్లి మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది:పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు
## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు:కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు
## రైతులు పండించిన సన్న వడ్లకు రూ.500 బోనస్:మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 15: నారాయణపేట జిల్లా మద్దూర్ కొత్తపల్లి మండలంలోని పల్లెగడ్డతండా,దోరేపల్లి,చెన్నారెడ్డిపల్లి,రేనివాట్ల,అప్పిరెడ్డిపల్లి,చెన్వార్,భూనీడు ,గొర్లోని బావి,గోకుల్ నగర్,మన్నాపూర్,కొత్తపల్లి,నిడ్జింత గ్రామాలలో గ్రామీణ పేదరిక నిర్మూలన వ్యవస్థ(సెర్ప్) డిఆర్డిఏ ఐకెపి వారి ఆధ్వర్యంలో





ఏర్పాటుచేసినహోవరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు,మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,మంగళవారం రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి,అమ్మి మోసపోవద్దని కోరారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది అన్నారు.వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందన్నారు.రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు.రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని,దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయన తెలిపారు.రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యే క దృష్టి సారించాలన్నారు.రైతులకు గన్ని సంచుల కొరత ఇతరత్రా సమస్యలు ఉంటే నేరుగా తనకు ఫోన్ చేయాలని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,జంగంబాబు,హన్మీ రెడ్డి,దుప్పట్ గట్టు వెంకట్,నరేష్,ఏపియమ్.నారాయణ,మద్దూరు మండల మహిళా సమైక్య అధ్యక్షులు అనిత,కార్యదర్శి సుగుణ,కోశాధికారి మమత,సీసీలు గోపాల్,అంజయ్య,సత్యనారాయణ,వెంకటయ్య,రైతులు వివిధ గ్రామ విఓఎ లు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై రాజా ద్రోహం కింద కేసు నమోదు చేయాలి

## -దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలి

తొగుట ఏప్రిల్15 (ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ రవికాంత్ కి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పైన పిర్యాదు





ఇవ్వడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు. తను చెరుకు శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో అంబేద్కర్ గారు జయంతి రోజు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రజాప్రభుత్వంని కూలుస్తాం అనడం సిగ్గుచేటు. ప్రజల ఓట్లతోనే గెలవాలి తప్ప డబ్బులతో ప్రభుత్వాన్ని కూల్చే దిశగా ఎమ్మెల్యేలను వ్యాపారవేతలతో మమేకమై డబ్బులతో ఎమ్మెల్యేలను కొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తా అనుకోవడం మీ దురబుద్ధి నిన్ను పాతాళంలో తొక్కుతుంది అన్ని హెచ్చరించారు. మొన్నటికి మొన్న మీరే మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం లో 10 యేండ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధి, నిధులు రాలేవు అని. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ దుబ్బాకకు నిధులు మంజూరు చేయడం అభివృద్ధికి బాటలు వేస్తున్నాడని మీరే మాట్లాడి మీరే ప్రభుత్వాన్ని కూలుస్తామనడం మీ విజ్ఞతకు వదిలేస్తున్నాను అని వాపోయారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీలు గాంధారి లత నరేందర్ రెడ్డి, గంట రవీందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, సీనియర్ నాయకులు పాగల కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మల్లారెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి. విజయ్ పాల్ రెడ్డి,పంది రాజు, నిరంజన్ రెడ్డి, సిద్ది శ్రీనాకర్ రెడ్డి,ఓలపు నారాయణ, భారత్, జీడిపల్లి స్వామి,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, సాజిద్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి జపాన్ పర్యటనకు సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం సమావేశ మవుతుంది. రాష్ట్రంలో పెట్టు-బడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై ప్రధానంగా చర్చలు జరుపనున్నారు.

## మే15 నుంచి26 వరకు సరస్వతీ పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి..

భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పుష్కరాలకు నిత్యం 50 వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. కాళేశ్వరంలో 17 అడుగుల ఏకశిల రాతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు-తెలిపారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో టెంట్ సిటీ-నిర్మించనున్నట్లు చెప్పారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 35 కోట్లు- కేటాయించిందని మంత్రులు పేర్కొన్నారు. తెలంగాణ సహా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు వస్తారని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజ రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

మొదటిపేజీ తరువాయి..

సెక్యూరిటీ- కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రారంభించి డిప్యూటీ సీఎం.. మహిళా సాధికారత కోసమే స్త్రీ




సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒకవైపు స్త్రీలను దేవతలుగా చూస్తేనే మరోవైపు కంట్రోల్ చేయాలనే ప్రయత్నం తరతరాలుగా జరుగుతూనే ఉ ందని అన్నారు. హిందూ కోడ్ బిల్లుతోనే మహిళా సాధికారత ప్రారంభం అయ్యిందని, అంబేద్కర్ వల్లే మహిళలకు హక్కులు లభించాయని గుర్తు చేశారు. మహిళలకు వారతసత్వ హక్కులు లభించాయని తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఫ్రీ బస్ స్కీం సక్సెస్ ఫుల్ గా నడుస్తోందని అన్నారు డిప్యూటీ- సీఎం. సోలార్ ఎ÷-లాంట్ నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించామని, దీంతో సోలర్ ఎ÷-లాంట్ నిర్వహణలో మహిళలకు భాగస్వామ్యం లభించిందని అన్నారు. ఇలాంటి స్త్రీ సమ్మిట్ లతో మహిళా సాధికారత సాధించవచ్చుని పిలుపునిచ్చారు.

# జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా. పక్క ప్రణాళికతో త్రాగునీటి సరఫరా కలెక్టర్

## త్రాగునీటి సరఫరా ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలి: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
## త్రాగునీటి సరఫరా,, ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )ఏప్రిల్ 15: త్రాగునీటి సరఫరా లో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని , ప్రజలకు ఎక్కడ ఎలాంటి




ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలు నందు వేసవిలో త్రాగునీటి సరఫరా, ,ఇందిరమ్మ గృహ నిర్మాణాల పురోగతి విషయాలపై అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఆర్ఓ భుజంగరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం సంబంధిత ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్స్, ఎంపీడీవోలు, ఎం పి ఓ లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవేసవికాలం పూర్తి చేసుకోని వర్షాలు వచ్చేవరకు త్రాగు నీటి సరఫరా అంశం పై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగు నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రత్యేక సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక , నీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు , నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి త్రాగునీరు ఇబ్బందులు తొలగించి ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా లో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరా ను ప్రతిరోజు పర్యవేక్షించాలని . ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు త్రాగునీరు సరఫరా అవుతున్న హ్యాబిటేషన్స్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి రిపోర్టు అందించాలన్నారు. అవసరమైన మేర సిబ్బందిని నియమించుకొని భూగర్భ జలాల నీటి స్థాయిని ఎప్పటికప్పుడు గమనిస్తూ జిల్లాలో అవసరమున్న వారికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో దారిద్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను ఎంపిక చేయాలని



తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని అట్టి జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967